


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 21 జూన్ 2025 | 14 పేజీలు





# త్వరలో..
# స్థానిక సంస్థల ఎన్నికలు..??

- జూలై ఆగస్టు నెలల్లో ఎన్నికలు
- ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- సర్పంచ్ పదవి కాలం పూర్తయ్యి 18 నెలలు
- ఎన్నికలకు ద్వితీయ శ్రేణి నాయకుల ఎదురుచూపు
- గ్రామాల్లో మూలనపడ్డ అభివృద్ధి పనులు



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

ఎప్పుడు ఎప్పడు అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగబోతున్నాయా... అంటే అవుననే సంకేతాలు ప్రభుత్వం నుండి వస్తున్నాయి. స్థానిక సంస్థల పదవీకాలం పూర్తయి సంవత్సరం గడిచిపోయిన ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో ద్వితీయ శ్రేణి నాయకులు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు. అదేవిధంగా స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనలో ఉన్న గ్రామపంచాయతీలు పలు అభివృద్ధి పనులకు దూరం అవుతున్నాయి. గ్రామాల్లో ముఖ్యమైన సానిటేషన్, చెత్త తొలగింపు, మురికి కాలువల నిర్వహణ కష్టతరమవుతుంది. గ్రామపంచాయతీలలో నిధులు లేక కార్యదర్శిలు ఇబ్బందులకు గురవుతున్నారు. 2లో

### క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం

# పెద్దపీట

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఆర్చరీ అకాడమీ ప్రారంభించిన ప్రభుత్వ విప్, శాప్ చైర్మెన్

సూర్య రాజన్న సిరిసిల్ల

ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం (మిగతా 2లో)





### కేంద్రమంత్రి బండి సంజయ్‌కు

# ఫోన్ చేసిన సిట్ అధికారులు

- విచారణకు సిద్ధంగా ఉండాలని కోరిన పోలీసులు
- నోటీసులు జారీ చేయనున్న పోలీసులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అనేక మంది రాజకీయ నేతల ఫోన్లను ట్యాప్ చేశారనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ (మిగతా 2లో)

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన ఇన్చార్జి మంత్రిని కలిసిన

# కరీంనగర్ జిల్లా నాయకులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో



# త్వరలో...స్థానిక సంస్థల ఎన్నికలు...??

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

**- సర్పంచుల పదవీకాలం 2024 జనవరిలో పూర్తయిన**

ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజల్లో ఓకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పార్టీలో ఉండే ద్వితీయ శ్రేణి నాయకులు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ద్వితీయ శ్రేణి నాయకులు స్థానిక సంస్థల్లో పోటీ చేసే అవకాశం వచ్చి అధికారాన్ని చేపట్టాలని చూస్తున్న ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడంతో వారు నిరాశకు గురి అవుతున్నారు. స్థానిక సంస్థల్లో పదవులు పొంది తద్వారా రాజకీయంగా ఎదగాలని చూస్తున్నారు. మరి వీరి కొరిక ఎంత తొందరగా నెరవేరుతుందో చూడాలి...

మరోవైపు త్వరలో ఎన్నికలు నిర్వహిస్తారని ప్రభుత్వ నుండి సంకేతాలు రావడంతో గ్రామాల్లో సరికొత్త రాజకీయ వాతావరణం నెలకొంటుంది. గత కొన్ని నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ఎదురుచూస్తున్న నాయకులు తమకు అనుకూలంగా రిజర్వేషన్లు వస్తే పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇది నిజమే అన్నట్టుగా రాష్ట్ర మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రావు కాంగ్రెస్ కార్యకర్తలకు సూచనగా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. దీనికి తోడు 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇచ్చేందుకు ప్రతిపాదించిన ప్రభుత్వం కొన్ని సమస్యలు ఉండడంతో పార్టీ కేటాయించే టికెట్లలో 42% బీసీలకు ఇస్తారని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం విశేషం ... వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని చూసినట్లయితే జూలై, ఆగస్టు నెలలో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహణ పూర్తవుతాయని తెలుస్తుంది

ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామాల వారిగా మండలాల వారీగా రిటర్నింగ్ ఆఫీసర్లకు శిక్షణలు ఇవ్వడం జరిగింది. ఎన్నికల ఓటర్ లిస్టు కూడా సిద్ధం చేయడం జరిగింది.ఎన్నికలు ఎప్పుడు అనే విషయం ప్రభుత్వం నుండి స్పష్టమైన సూచనలు వస్తే ఎన్నికల నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని ఎన్నికల సంఘం ప్రకటించింది. దానికి అనుగుణంగా స్థానిక సంస్థల్లో ఎన్నికల అవసరమైన సామాగ్రిని ఆయా మండలాల కేంద్రాలకు తరలించడం జరుగుతుంది. ఇప్పటికే ఎన్నికల ప్రధాన అధికారి జిల్లాల కలెక్టర్లతో సమావేశమై తగు సూచనలు చేయడం జరిగింది.వీటన్ని దృష్టిలో పెట్టుకొని చూసినట్లయితే స్థానిక సంస్థల ఎన్నికలు ఈసారి ఇలాంటి వాయిదాలు లేకుండా జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దా పీట

***(మొదటి పేజి తరువాయి)***

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో ఆర్చరీ అకాడమీ ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని బతుకమ్మ ఘాట్ వద్ద స్టేడియం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీటవేస్తోందని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం, చందుర్తి మండలం మూడపల్లి వద్ద మినీ స్టేడియం నిర్మాణం, సిరిసిల్ల పట్టణంలో మినీ స్టేడియంలో నిర్మాణం కోసం స్థల పరిశీలన చేయడ%శీ% జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఆర్చరీ అకాడమీని సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు.. ప్రజా ప్రభుత్వంలో కోరుట్ల,వేములవాడ, సిరిసిల్ల ప్రాంతాల్లో 5 ఎకరాలు స్టేడియం నిర్మాణం కోసంమంజూరి చేయడం జరిగిందన్నారు.ఎల్లప్పుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలు జిల్లా పరిధిలో జరిపేందుకు తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తున్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.క్రీడాకారులు జీవితంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారుస్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివ సేన రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ కృషి ఫలితంగా వేములవాడ నియోజకవర్గంలో రెండు స్టేడియాలు మంజూరు అయ్యాయి అన్నారు.గత ప్రభుత్వం క్రీడాకారులను క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదని,వారు 10 సంవత్సరాల కాలంలో క్రీడలకు 400 కోట్లు కేటాయిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో 11 నెలల్లోనే 800 కోట్లు కేటాయించడం జరిగినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచి గ్రామాల్లో నుంచి ఒలంపిక్ లో ఆడేలా మెరికల్ లాంటి క్రీడాకారులను తయారు చేయునున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెలుమల స్వరూప, గ్రంథాలయ ఛైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- మానకొండూర్ తహశీల్దార్: కె.విజయ్ కుమార్**

**సూర్య - మానకొండూర్ :**

రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మానకొండూర్ తహశీల్దార్ కె.విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం లలితపూర్, దేవంపల్లి గ్రామంలో నిర్వహించిన సదస్సును ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవంపల్లి గ్రామం నుండి 141, లలితాపూర్ నుండి 14 దరఖాస్తులను స్వీకరించినట్లు తహశీల్దార్ తెలిపారు.రైతులు ఎలాంటి భూసమస్యలున్నా భూభారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులను అందించాలని సూచించారు. అనంతరం రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం తీసుకువచ్చిందని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ మర్రి ఓదెలు, నయాబ్ తహశీల్దార్ సమ్మయ్య, ఆర్ఐలు ప్రీతి, రాములు,సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బి ఆర్ఎస్

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రతిపక్ష నేతగా కేటీఆర్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక దళిత నాయకుడు గజ్జలకాంతం అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైనచర్య అని మరోసారి మా నాయకునిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని భారత రాష్ట్ర సమితి నాయకులు హెచ్చరించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత రాష్ట్ర సమితి నాయకులు అందే సుభాష్, బాలయ్య,మాట్ల మధు మాట్లాడుతూ కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గజ్జలకాంతం తీరును ఖండించారు.దేశ విదేశాల్లో మంచి పేరు గడించిన గొప్ప వ్యక్తి కేటీఆర్ అని అలాంటి నాయకుని పట్టుకొని ఇష్టం వచ్చినట్లు గజ్జలకాంతం మాట్లాడడం సిగ్గుచేటన్నారు.ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన రేవంత్ రెడ్డి చెప్పుదు మాటలకు తలొగ్గి గజ్జల కాంతం మాట్లాడడం సరికాదన్నారు.దళిత జాతి నిన్ను క్షమించదన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేసిన కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం గజ్జల కాంతంకు తగదన్నారు. ఇంకొకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేలేదని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో పాతూరు రాజిరెడ్డి,కుంభాల మల్లారెడ్డి,సుంకపాక మనోజ్ కుమార్,సిలివేరి చిరంజీవి,కత్తెర వరుణ్,గుండు ప్రేమ్ కుమార్, కందుకూరి రామ గౌడ్,ఫంగ మధు,షాదాబ్, వేముల గంగాధర్ పాల్గొన్నారు.






## ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన ఇన్చార్జి మంత్రిని కలిసిన కరీంనగర్ జిల్లా నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పెద్ద పల్లి నియోజక వర్గ శాసనసభ్యులు చింత కుంట విజయ రమణారావు, మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేష్ శుక్రవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినారు.



## కరాటే విద్యార్థులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**

ఇటీవల జరిగిన కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచిన హుజురాబాద్ పట్టణానికి చెందిన గ్లోబల్ షో టో ఖాన్ కరాటే దు అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ కరాటే విద్యార్థులకు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా కరాటే విద్యార్థులను మాస్టర్ జలీల్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, రిటైర్డ్ పి డి సొల్లు సారయ్య, కొలిపాక సమ్మయ్య, ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఎండి ఖలీద్ హుస్సేన్, ఆకుల సదానందం, తదితరులుపాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ కు ఫోన్ చేసిన సిట్ అధికారులు

***(మొదటి పేజి తరువాయి)***

అధికారంలోకి వచ్చాక ఫోన్ ట్యాపింగ్ పై విచారణ చేస్తున్న సిట్ బృందం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ ను కూడా ట్యాప్ చేసినట్లు నిర్ధారించింది. శుక్రవారం సిట్ పోలీసులు బండి సంజయ్ కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ కు అధికారులు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రితో నోటీసులు పంపిస్తాం. విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. అందుబాటులో ఉండండి" అని సిట్ పోలీసులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

**సూర్య కరీంనగర్**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ (ఏ), కరీంనగర్ కళాశాల ప్రాంగణంలో జూన్ 20న ముందస్తుగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొ. డి. వరలక్ష్మి నేతృత్వంలో, %ూూాజ% కోఆర్డినేటర్ డాక్టర్ కల్పనా,అధ్యాపక బృందం పర్యవేక్షణలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శివ మాధవి యోగ ఇన్స్ట్రక్టర్ (మోరాజీ దేశాయ్ జాతీయ యోగ ఇన్స్టిట్యూట్) వారు వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామ పద్ధతులు, ధ్యానం వంటి యోగా మెళకువలను ప్రదర్శించారు. యోగా ద్వారా ఆరోగ్య పరిరక్షణ, మానసిక శాంతి మరియు శారీరక దృఢత ఎంత ముఖ్యమో పై అంశాలపై అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ వారు యోగా ప్రాముఖ్యతను వివరించి, ప్రతి రోజు యోగా సాధనను జీవితంలో భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. యోగా ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రోఫెసర్లు : కంట్రోల్లర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్. శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నల్లా. మనోజ్ కుమార్,అడిషనల్ కంట్రోల్లర్ డాక్టర్ రజని దేవి, డాక్టర్ విద్య,నారాయణ, బోధకులు, నాన్-టీచింగ్ సిబ్బంది తమ సహకారం అందించారు.

# ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- మూడపల్లి గ్రామంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం స్థల పరిశీలన**

**సూర్య, చందుర్తి**

ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి మినీ స్టేడియం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందనీ తెలిపారు. ఈ ప్రాంతం అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీటవేస్తోందని అందులో భాగంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలో మూడ్‌పల్లి గ్రామంలో 6 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. వేములవాడ లో ఆగిపోయిన మినీ స్టేడియం పనులు, సిరిసిల్ల లో మినీ స్టేడియం నిర్మాణం కోసం భూమి సేకరణ పూర్తైందన్నారు.. ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు



ఉంటాయని అన్నారు.. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిదిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తున్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. క్రీడాకారులు జీవితంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో మంత్రుల చేతుల మీదుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో శివ సేన రెడ్డి మాట్లాడుతూతన స్పోర్ట్స్ చైర్మన్గా నియామకం అయిన నాటి నుండి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గంలో మినీ స్టేడియంలో నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నారు. వారి కృషి ఫలితంగా నేడు వేములవాడ నియోజక వర్గంలో రెండు స్టేడియాలు మంజూరు అయ్యాయి అని గత ప్రభుత్వం క్రీడాకారులను క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదుఅని వారు 10 సంవత్సరాల కాలంలో క్రీడలకు 400 కోట్లు కేటాయిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 800 కోట్లు కేటాయించడం జరిగినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచి గ్రామాల్లో నుంచి ఒలంపిక్ లో ఆడేలా మెరికల్ లాంటి క్రీడాకారులను తయారు చేయునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, చందుర్తి తహసీల్దార్ శ్రీనివాస్, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 28 మందికి జైలు శిక్షలు

**- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 28 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శుక్రవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 28 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 13 మందికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందన్నారు. ఒక వ్యక్తి రెండుసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన దానికి 3000, పది రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. ముగ్గురికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు, మూడు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింద



న్నారు. ఒక వ్యక్తికి 3000 ఫైన్, ఐదు రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. ఆరుగురికి ఒక్కొక్కరికి 4000 ఫైన్, నాలుగు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. నలుగురికి ఒకరికి 3000 పైన రెండు రోజుల జైలు శిక్ష జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి, వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశాలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుత యని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డాక్టర్ చెన్నాడి రవీందర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన కేంద్రమంత్రి

**- బండి సంజయ్**

**సూర్య, బోయినపల్లి**

బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డా. చెన్నమనేని వికాస్ మేనమామ, సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ చెన్నాడి రవీందర్ రావు




ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ శుక్రవారం బోయినిపల్లి మండలం కొరెం గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైద్య రంగంలో వారు చేసిన సేవలను కొనియాడరు. వెంట బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు ఉన్నారు.

## మా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

**- వృద్ధాశ్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ. 10వేలు అందజేత**

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ అభాగ్యుల వృద్ధాశ్రమం లో శుక్ర వారం చొప్ప దండి




ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూప దేవి సంవత్సరికం సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. వృద్ధుల అవసరాల నిమిత్తం రూ. 10 వేలు విరాళంగా నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ ‌కు అందజేశారు.

## పెద్దమ్మ తల్లి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో మహాలక్ష్మీ వీధిలో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది



శ్రీనివాస్ పాల్గొన్నారు. అమ్మ వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దీవెనలతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.

## రాజన్న అనుబంధ ఆలయాలలో ఈఓ రాధా బాయి సందర్శన

**సూర్య, వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి అనుబంధ అలయాలైన శ్రీ బద్దీ పోచమ్మ, శ్రీ భీమేశ్వర స్వామి, శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయాలను శుక్రవారం ఈఓ రాధా బాయి సందర్శించారు.



బద్ది పోచమ్మ గుళ్లో రాబోయే ఆషాడమాసం పట్టణ వివిధ కుల సంఘాలు జరపబోయే బోనాల పండుగ జాతర అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వాహణ అధికారి గోవిందు అశోక్ కుమార్, అనుబంధాలయాల పర్యవేక్షకులు వి వెంకట ప్రసాద్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపె లక్ష్యంగా పనిచేయాలి

**- ముచర్ల లింగన్నపేట లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర**

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం ముచ్చర్ల లింగన్నపేట గ్రామంలో శుక్రవారం భారత్ వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి నాయకులను గెలిపించుకునేందుకు సంసిద్ధం కావాలని సూచించారు. దేశభద్రతకి తొలి ప్రాధాన్యతో పాటు సులభతరమైన వ్యాపారాన్ని ప్రోత్సహించి భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఎన్నో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మార్గం సుగమం చేసి ప్రపంచ స్థాయిలో భారత్ కు గుర్తింపు తెచ్చిన నాయకుడుప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ నాగరాజ్ గౌడ్, నాయకులు సత్యనారాయణ, దుర్గేష్ యాదవ్, రాకేష్, శ్రీనివాస్, నర్స గౌడ్, కృష్ణ, మహేష్ యాదవ్, శంకర్ రెడ్డి, భూమ లింగం, మహేందర్ రెడ్డి, దేవేందర్ యాదవ్, పుల్యా నాయక్, శ్రీనివాస్ చారి, నర్సింలు, రాజు, నవీన్, రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు సేవిస్తూ చెడు అలవాట్లకు బానిస కావద్దు

**- ఎస్సై రాజ్ కుమార్**

**సూర్య, బోయినపల్లి**

విలాసాగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు మత్తు



పదార్థాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ రాజ్ కుమార్. మత్తు పదార్థాలు గంజాయి సేవించడం వల్ల జరిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించరు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై మత్తు పదార్థాలు సేవిస్తూ చెడు అలవాట్లకు బానిసై నేరాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు సక్రమ పద్ధతిలో ఉంటూ మంచిగా చదువుకొని ఉద్యోగాలు సాధించాలని తల్లిదండ్రుల కల నెరవేర్చాలని సొంత ఊరికి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అసమర్థత సీఎం వల్ల

# తెలంగాణ అభివృద్ధి కుంటుపడింది

### - తాజా మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత

**సూర్య, రాయికల్**

అసమర్థత సీఎం వల్ల తెలంగాణ అభివృద్ధి కుంటుపడిందనీ,గ్రామాల్లో,పట్టణాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయి ప్రజలు అవస్థలు పడుతున్నారనీ తాజా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ అన్నారు.రాయికల్ పట్టణంలోని పలు వార్డులను మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి తో పాటు ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పని చేస్తే, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. సానిటేషన్ మీద కనీసం శ్రద్ధ కూడా ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు.మాజీ ఎంపీ,ఎమ్మెల్సీ కవిత కృషి



వల్లే రాయికల్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పాటు అయిందని అన్నారు.కవిత వల్లె రాయికల్ పట్టణ అభివృద్ధి చెందిందని,ఆమె నిజామ బాద్ ఎంపీగా ఉన్నప్పుడు రాయికల్ పట్టణ అభివృద్ధి కోసం మంజూరు చేసిన 25 కోట్ల రూపాయలలో ఇంకా రెండున్నర కోట్ల రూపాయలు మిగిలి ఉండడంతో,ఆ మిగిలిన నిధులతో పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు,డ్రైనేజీలను పూర్తి చేయాలని ఆమె అన్నారు. డ్రైనేజీలు లేక వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, డెంగ్యూ, మలే రియా వంటి సీజనల్ వ్యాధులు బాధపడుతు న్నారని, వెంటనే డ్రైనేజీలు,రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి ప్రజలను సీజనల్ వ్యాధుల నుండి కాపా డాలని అన్నారు. ఇప్పుడున్న అసమర్థత సీఎం వల్ల తెలంగాణ అభివృద్ధి కుంటుపట్టిందని అన్నారు. వీరి వెంట రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మండల అధ్యక్షులు బర్కం మల్లేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయ శ్రీ, నాయకులు మహేష్ గౌడ్, తిరుపతి,ప్రశాంత్ రావు, రామ్ చంద్ర,వినోద్, ప్రసాద్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని విన్నతి

### - ఎస్.ఐ.ఎం.ఐ నాయకులు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

పట్టణములోని ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన మిషన్లు ఏర్పాటు ఆర్థోపెడిక్ తదితర డాక్టర్లు లేరు ఎమర్జెన్సీ కేసులు పట్టడం లేదు బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కావున తగు చర్యలు తీసుకొని హాస్పిటల్కు అవసరమైనవి కల్పించుట గురించి డాక్టర్ సునీతా రాణి మెడికల్ సూపరింటెండెంట్, రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ కుమార్, ఆర్‌డిఓ కార్యాలయంలో వినత పత్రం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆల్ ఇండియ్ మజ్లిస్ఇ, ఇద్దేహదుల్ ముస్లీమన్, కోరుట్ల ఎస్.ఐ.ఎం.ఐ ఎం టౌన్ అధ్యక్షుడు ఎం.ఎ.రఫీ, అబ్దుల్ వజీద్ జనరల్ సెక్రటరీ



పట్టణ ములో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ కేసులు వస్తే వాటిని పరిష్కరించకుండా జగిత్యాలకు తరలిస్తున్నారు. దీని వలన పేషెంట్లు మార్గమధ్య లో చనిపోవలసి వస్తున్నది లేదా సరైన సమయా నికి ట్రీట్మెంట్ అందడం లేదు. అదే విధంగా ఆర్థోపెడిక్ డాక్టర్ లేడు దీని వలన రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎక్రే ఉన్నదో లేదో తెలియదు ఉన్నగాని వాడడం లేదు అన్న పోహలు ఉన్నాయి వివిధ సమస్యలు ఉన్న పట్టించుకునే నాథుడు కరువాయాడని ఇలాంటి సమస్యల పరిష్కారానికి ముగ్గు చూపి ఆసుపత్రిలో కావాల్సిన అన్ని సదుపాయలను ఏర్పాటు చేయాలని వారు విన్నవించారు. ట్టించుకోవడం లేదు. స్పెషలిస్ట్ డాక్టర్లు లేరు. ఆల్ట్రా స్కానింగ్ లేదు, జనరల్ సర్జన్ లేరు, ఇ.ఎన్.టి. డాక్టర్ లేరు, బ్లడ్ బ్యాంక్ లేదు.కావున పట్టణ & గ్రామీణ ప్రజలయందు దయతలచి ఇట్టి ఆసుపత్రిలో ఏఏ వసతులు, సౌకర్యాలు, డాక్టర్లు అవసరమో వాటిని సమకూర్చి, పేషంట్లకు తగు న్యాయం చేయగలరని కోరారు.

## ప్రజా మరుగుదొడ్లను శుభ్రపరిచిన పారిశుద్ధ కార్మికులు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

నూరు రోజుల ప్రణాళికల విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశాలతో అపరిశుభ్రత పరిసరాలను గుర్తించి పారిశుద్ధ్యగా తీర్చిదిద్దం




లో భాగంగా రోజు ఏకీన్నూర్ దగ్గర గల టాయిలెట్లను పురపాలక పరిశుద్ధ కార్మికులు శుభ్రపరచడం జరిగింది.దీనిలో భాగంగా ఈరోజు మున్సిపాలిటీలో విధులు నిర్వహించే ఆటో డ్రైవర్లు తమ రోజూ వారి విధులు ముగిసిన తరువాత నూరు రోజుల ప్రణాళికలో బాగంగా క్యాంపెయిన్‌లో భాగంగా కోరుట్ల పట్టణంలోని ఏకీన్నూర్ బస్టాండ్ వద్దన్న పబ్లిక్ టాయిలెట్ వద్దకు వెళ్లి దానిని స్వయంగా శుభ్ర పరచి బహిరంగ మలమూత్ర విసర్జన (OU/OD)నిషేధించాలి పబ్లిక్ టాయిలెట్ ఉపయోగించాలి అని నినాదాలు చేశారు. అంతే కాకుండా ఈ క్యాంపియన్ భాగంగా కోరుట్ల పట్టణంలోని ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి కోరుట్ల పట్టణానికి వచ్చేటటువంటి ప్రజలు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకుని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేష్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల కిచెన్ షేడ్ల నిర్మాణంకు ఉపాధి హామీ నిధుల మంజూరు

**సూర్య - కథలాపూర్**

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పాఠశాలల కిచెన్ సేడ్ల



నిర్మాణం కోసం నిధులను కరీంనగర్ ఎంపి, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మంజూరు చేశారని బిజెపి మండల అధ్యక్షుడు మల్యాల మారుతి తెలిపారు. మండల కేంద్రంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతో మండలంలోని పలు గ్రామాల పాఠశాలలకు నిధులు మంజూరు అయ్యాయని మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ కు రూ.10 లక్షలు, సిరికొండ, ఇప్పపల్లి, దుంపెట, అంబారీ పేట (లంబాడి తాండ),మండల ప్రజా పరిషద్ పాఠశాలలకు రూ.5 లక్షలు, చింత కుంట జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలకు రూ.5 లక్షలు కిచెన్ షెడ్ల నిర్మాణంకు హెచ్చించారని పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరు పట్ల బిజెపి నాయకులు కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కంటే సత్య నారాయణ, సీనియర్ నాయకులు రాచ మడుగు వెంకటేశ్వర రావు, నరెడ్ల రవి, తోట గంగారెడ్డి, జిల్లా సత్య నారాయణ, అల్లకొండ నవీన్, కథలాపురం మహేష్, గాంధారి శ్రీనివాస్, రాజేష్, కల్లెడ ప్రసాద్,ప్రవీణ్, శాంతారాం, శ్రీహరి,రాజు,మల్లేష్, సాయి రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పాఠశాల ప్రహరికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం నాగులపేట గ్రామంలో నాగులపేట మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి తన స్వంత నిధులు 5 లక్షల రూపాయలతో పాఠశాల చుట్టూ నిర్మించబోయే ప్రహరీ గోడ, మూత శాలల నిర్మాణానికి ఎమ్మెల్యే సంజయ్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. అనంతరం విద్యార్థుల వద్దకు వెళ్లి విద్యార్థులను పలకరిస్తూ విద్యార్థులను పలు సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు సాయంత్రం పాఠశాల ముదిగిన తర్వాత సంగెం గ్రామానికి చెందినవిద్యార్థులకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రధానోపాధ్యాయులు తాజా మాజీ సర్పంచ్ భాస్కర్ ఎమ్మెల్యే కున్నవించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోరుట్ల డిపో మేనేజర్‌తో మాట్లాడి సమయా నికి బస్సు వచ్చేల చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందుటకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ద్వారా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షల కొరకు ఎస్సి ఎస్టీ బిసి అభ్యర్థులకు హైదరాబాద్‌లోని రాజేంద్ర నగర్‌లో గల గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్షియల్ పద్దతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ పొందుటకు అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం రూ 3 లక్షలకు మించరాదన్నారు. ధరఖాస్తులు ఈ నెల 14 నుండి జులై 4 వ తేదీ వరకు ఆన్ లైన్‌లో రిజిస్టర్ చేయా లన్నారు. మరిన్ని వివరాల కొరకు సెల్ నంబర్ 6281766534కు పని దినాల్లో మాత్రమే సంప్రదించాలన్నారు.

## కలిగోట గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడుగా మాజీ సర్పంచు నారాయణ గౌడ్

**సూర్య-కథలాపూర్**



మండలంలోని కలిగోట గ్రామ అభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షుడుగా మాజీ సర్పంచు వేముల నారయణ గౌడ్‌ను ఎన్నుకున్నారు.శుక్రవారం గ్రామంలోని వివిధ కులాల పెద్ద మనుషులు సమావేశమై గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులను నియమించుకున్నారు. వీరి నియామకం పట్ల అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రాష్ట్ర ఫిషర్మన్ ప్రధాన కార్యదర్శి కల్లెడ గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు.

## లాటరీ ద్వారా బెస్ట్ అవేలబుల్ స్కూల్స్‌లో ప్రవేశాలకు విద్యార్థుల ఎంపిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




బెస్ట్ అవేలబుల్ స్కూల్స్‌లో ప్రవేశాలకు లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ బి ఎస్ లత తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ స్కీం లక్కీ డ్రా నిర్వహించారు. బెస్ట్ అవేలబుల్ స్కూల్స్‌లో 1 వ తరగతి నాన్ రెసిడెన్షియల్‌కు 93 మంది ధరఖాస్తు చేసుకోగా 75 మంది విద్యార్థులను, 5 వ తరగతి 120 మంది ధరఖాస్తు చేసుకోగా 75 మందిని లాటరీ ద్వారా ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

శనివారం 21 జూన్ 2025




# రామగుండాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా

## - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం నియోజకవర్గ ప్రజలు కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలను చేప ట్టడం జరుగుతుందని, అభివృద్ధికి చిరునామాగా రామగుండంను మార్చడమే ధ్యేయంగా పనిచే స్తున్న తనకు, అధికార యంత్రాంగానికి ప్రజల సహకరించాలని స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. ఈ మేరకు శుక్ర వారం రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎన్టీపీసీ హెలిప్యాడ్ ట్యాంక్ నుండి నర్రశాలపల్లి ప్రభుత్వ పాఠశాల వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి కోట్లాది రూపాయలతో రామగుం డం నగరంలోని అన్ని డివిజన్ లలో రోడ్లు,



కాలువల నిర్మాణ పనులు ప్రారంభించడం జరి గిందని, త్వరలోనే అవి తుది రూపానికి వచ్చిన తర్వాత అభివృద్ధి అనేది ప్రజల కళ్ళ ముందు ప్రత్యక్షమవుతుందని అన్నారు. రామగుండం పట్టణంలో మూత పడిన జెన్ కో పవర్ హౌస్ స్థానంలో రూ.55 వేల కోట్ల విలువైన విద్యుత్ ప్రాజెక్టును సాధించుకోవడం జరిగిందని, రామ గుండానికి పునర్ వైభవం తీసుకోవచ్చే విధంగా నవ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పుకొచ్చారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ రామగుండం అభివృద్ధిలో ఎంపీగా తన భాగస్వామ్యం ఉంటుందని, దివంగత నేత కాకా వెంకట స్వామి కృషితో సింగరేణి కార్మి కులకు ఫించను మంజూరు అయిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే అప్పటి పెన్షన్ విధానమే ఇంకా కొనసాగుతుందని ఇట్టి విషయాన్ని తాను పార్లమెంట్ లో ప్రస్తావించి ఫించను మొత్తం పెరగడానికి చర్యలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్య క్రమంలో నగర పాలక సంస్థ ఎస్ఇ శివానంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, కొలిపాక సుజాత తదితరులతో పాటు పలువురు నాయ కులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరే ట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భూ భారతి చట్టం అమలుపై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ భారతి చట్టం క్రింద జిల్లా లోని రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో మొత్తం మీద దాదాపు 15 వేల వరకు వివిధ భూ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాధా బైనామా దరఖాస్తు లను పక్కన పెడితే 10 వేల దరఖాస్తులు ఉంటా యని, రాబోయే 45 రోజుల వ్యవధిలో వీటిని పరిష్కరించేలా కార్యచరణ అమలు చేయాలని అన్నారు.ప్రతి దరఖాస్తు పరిష్కారానికి మండలం



లో తహసిల్దార్ బాధ్యత వహించాలని, ఏం దరఖాస్తు కూడా నోటీస్ లేకుండా పరిష్కరించవ ద్దని, ప్రోసిద్యూరల్ ల్యాప్స్ చేయవద్దని అన్నారు. అధికారులు మానవతా దృక్పథంతో పని చేయా లని, అనవసరంగా దరఖాస్తులను తిరస్కరించవ ద్దని, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీలైనంతగా వరకు దరఖాస్తు పరిష్కారానికి మొగ్గు చూపాలని అన్నారు.ప్రతి మండలంలో పెండింగ్ ఉన్న భూ భారతి దరఖాస్తుల సంఖ్య ఆధారంగా జూన్ 23 నుంచి ఆగస్టు 14 వరకు రోజుకు ఎన్ని పరిష్కారం కావాలి, ఎన్ని బృందాలను ఏర్పాటు చేసుకోవాలో ప్లాన్ చేసుకోని, అందుకు అనుగుణంగా బాధ్యతలను సిబ్బంది కేటాయించా లని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులకు మనం పరిష్కారం చూపలేని పక్షంలో దానికి గల కారణాలను తెలియజేస్తూ స్పష్టంగా జవాబు రాయాలని, దరఖాస్తుదారుని కార్యాలయాల చుట్టూ తిప్పుకునే ధోరణి ఉండ వద్దని అన్నారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు వాటికి గల కారణాలను తెలియ జేస్తూ ఎక్సెల్ షీట్ తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు జర్గకుండా చర్య లు తీసుకోవాలని అన్నారు.అనంతరం మండలా ల వారీగా భూ భారతి చట్టం దరఖాస్తుల పరి ష్కారానికి అనుసరించే కార్యచరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఎ ఓ శ్రీనివాస్, సి సెక్షన్ సూపరిండెంట్ ప్రకాష్ తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ధర్తీ ఆబాజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య మంథని రూరల్**

పీఎం ధర్తీ ఆబాజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభి యాన్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం మంథని మండలం బట్టుపల్లి గ్రామం లో నిర్వహించిన పీఎం ధర్తీ ఆబాజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబాజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. బట్టుపల్లి గ్రామం లో నేడు జరుగుతున్న ప్రత్యేక క్యాంపులో ప్రజల నుంచి ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ , నరేగా జాబ్ కార్డు, మొదలగు వివిధ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరించి అర్హులైన వారంద రికీ అందిస్తామని అన్నారు. ప్రభుత్వానికి సంబం ధించి ప్రతి కార్యక్రమం రేషన్ పద్ధతిలో గిరిజన ఆది వాసులందరికీ అందించేందుకు ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం అవగాహన క్యాంప్ ఏర్పాటు చేశామని,ప్రజలు ఈక్యాంప్‌ను వినియో గించుకుని ప్రభుత్వం అందించే వివిధ పథకాల కు తమ దరఖాస్తులను సమర్పించి అర్హులైన వారు లబ్ది పొందాలని కలెక్టర్ కోరారు. పోడు భూముల పట్టాలు ఉన్న గిరిజన ఆదివాసీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరా గిరిజన సౌర వికాసం పథకం కింద ఉచితంగా సౌర విద్యుత్



మోటార్, డ్రిప్ సౌకర్యం ఆరు లక్షల రూపాయ లు ఖర్చు చేసి అందిస్తున్నారని, దీనికోసం కనీ సం 5 ఎకరాల భూమి ఉండాలని, మన జిల్లాలో అంత విస్తీర్ణంలో ఒక్కరి దగ్గరే పోడు భూములు లేనందున, ఇద్దరు ,ముగ్గురు గిరిజన రైతులు కలిసి వస్తే సంయుక్తంగా 5 ఎకరాల బ్లాక్ తయారు చేసి ఈ పథకం వర్తింప చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కె.సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టి యాజమానిపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు పిర్యాదు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామంలో పీపీసీ ఇటుక బట్టిలో చిన్నపిల్లతో వెట్టిచాకిరీ చేపిస్తున్న యజమాని వెంకన్నపై చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్‌కు దళిత బహుజన లేబర్ సంక్షేమ సంఘం వ్యవస్థా



పక అధ్యక్షుడు బొంకూరి కైలాసం శుక్రవారం పిర్యాదు చేశారు. బట్టీలో బాలలతో ఎందుకు పని చేయిస్తున్నారని ప్రశ్నించినందుకు నన్ను కులం పేరుతో దూషించడమే కాకుండా బెదిరింపులకు పాల్పడ్డాడని కమీషన్ సభ్యుడికి తెలిపారు. దీనిపై వెంటనే విచారణ జరిపించి యజమాని లైసెన్స్ రద్దు చేసి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుని భాల కార్మికులకు వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించాలని కోరారు. కమిషన్ సభ్యులు సానుకులం గా స్పందించడం జరిగిందని కైలాసం తెలిపారు. ఆయన వెంట కండె కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# దక్షణ మూర్తి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సంజయ్

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్) సంచాలకులు బూర్ల దక్షిణ మూర్తి తల్లి ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను శుక్రవారం కేంద్ర



హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయనతో బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సురేష్ రెడ్డి, నాయకులు గర్రెపల్లి నారాయణ స్వామి, గాదె రంజి త్ రెడ్డి, మల్లారపు అంజయ్య, గుజ్జుల మల్లారెడ్డి,కంకణాల జ్యోతి బస్, అడ్డగుంట తిరుపతి, గోపు సురేందర్ రెడ్డి,రాయపాక మనోహర్, అసంపల్లి రవి, కిరణ్, తిరుపతి, వేణు గోపాల్ రెడ్డి,పర్శరాం గౌడ్, తిరుపతి, కోడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐని సన్మానించిన నాయకులు

**సూర్య సెంటినరీ కాలనీ**

కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డిని కమాన్ పూర్‌కి చెందిన కాంగ్రెస్ నాయకులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి సన్మానించారు. ఈయ నతో పాటు చెప్యాల సంపత్ రావు, కాంతాల సంపత్ రెడ్డిలు సిఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో సన్మానించి బోకే అందించారు.



# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా ఎంపీ వంశీ కృష్ణ

**సూర్య ఓదెల**

ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్దపల్లి పార్ల మెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ నాయకులు, పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలి



కారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజల గుండెల్లో కాక ఉన్నా రని ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతామని అన్నారు. మల్లన్న ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపిన ఆయన తెలంగాణ ఉద్యమకారుల సంక్షే మానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి చర్చిస్తామని హామీ ఇచ్చారు. తాను తన తండ్రి మంత్రి వివేక్ పెద్దపల్లి ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని, ఎంపీ ఫండ్స్ నుండి ఆలయాని కి నిధులు మంజూరు చేస్తామని రైల్వే స్టేషన్ అభివృద్ధి, పలు రైలు ఆగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్, సాత్తూర రవి, అల్లం సతీష్, శ్రీనివాస్, బండి సది,వంగ రవీందర్, వెంకట్ రెడ్డి, సురేష్, గుండేటి రాహుల్, రాజేష్ ,ఆవుల ముత్తయ్య,శంకర్,ప్రభాకర్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**- బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన విశ్వవిద్యాలయంలో బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ కరీంనగర్ పట్టణ బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు బొంకూరు మోహన్ కలిసి విలేకరులతో మాట్లాడుతు విద్యా సంవత్సరం మొదలైంది కానీ ఇప్పటివరకు రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం చాలా విడ్డూరంగా ఉంది. రాష్ట్రంలో ప్రవేట్ విద్యాసంస్థలు ఫీజులు అధిక మొత్తంలో వసూలు చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులను ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు డబ్బుల కోసం చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు కొన్ని ప్రైవేటు పాఠశాలలు సంవత్సరానికి ఒకసారి స్కూల్ యూనిఫామ్ మార్చుతున్నరు అని అన్నారు. జిల్లాస్థాయి విద్యాధికారులు మండల స్థాయి విద్యాధికారులు కనీసం తనిఖీలు నిర్వహించడం లేదు ప్రైవేట్ పాఠశాలలో యాజమాన్యాలు ఎక్కువ దరకు స్కూలు యూనిఫామ్ లు , స్కూల్ పుస్తకాలు , షూలు , ఇలా విద్యార్థులకు సంబంధించిన పరికరాలను ఎక్కువ ధరలకు అమ్ముకుంటూ విద్యార్థుల తల్లిదండ్రుల కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్నారు తనిఖీలు చేయవలసిన విద్యాశాఖ అధికారులు కనీసం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుండడం విద్యార్థుల తల్లిదండ్రులను ఆందోళన గురిచేస్తు ంది కనీసం విద్యార్థుల సమస్యలను ఏదైనా ఒక మంత్రికి చెప్పుకుందాం అంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను చెప్పుకోవడా నికి కనీసం విద్యాశాఖ మంత్రి లేక విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర మనో వేదన గురవుతున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గెలిచిన ఎమ్మెల్యే లల్లో విద్యాశాఖను సమర్ధవంతంగా నిర్వహించే ఎమ్మెల్యే దొరుకుతలేడా మీకు విద్యాశాఖను నిర్వర్తించడం చాతకాకపోతే వెంటనే మీరు ముఖ్య మంత్రి పదవికి రాజీనామా చేయాలి లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ధర్నాలు చేసి రాష్ట్రంలో మీ ఎమ్మెల్యేలు మంత్రులు తిరగకుండా ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం పక్షాన తీవ్రంగా హెచ్చరిస్తు న్నాం అని అన్నారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షుడు కళ్యాణ్ ఎస్ఆర్ఆర్ కళాశాల టిఆర్ఎస్వి అధ్యక్షుడు నాయిని అన్వేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంకు ఆర్థిక సహాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం గంగారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం నిర్మాణానికై ఆలయ కమిటి సభ్యులు, గంగారం గ్రామస్తులు ఆర్థిక సహాయం చేయాలని యుప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డిని విన్నవించుకున్నారు. అడిగిన వెంటనే ఆలయ నిర్మాణానికి మా గ్రామ అభివృద్ధిలో భాగంగా రూ. 50,116 తన అనుచరులచే అందజేసి తన గొప్పతనాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గంగారం మాజీ సర్పంచ్, ఆలయ కమిటి చైర్మన్ పింగిలి కోమల్ రెడ్డి మాట్లాడుతూ వీణవంక ముద్దు బిడ్డ, యుప్ టివి అధినేత ఉదయ్ నందన్ రెడ్డి మా గ్రామానికి కరోనా విపత్తులో కాలంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారని, మా గ్రామ అభివృద్ధిలో, ఆలయ అభివృద్ధికి భాగస్వాములు అవుతున్నందుకు ఆయనకు నా తరపున, మా గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటిసి దసారపు ప్రభాకర్, ఆలయ చైర్మన్ పింగిలి కోమల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసం సంపత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పుల్లూరు కుమార్, కూరపాటి కుమార స్వామి, బైరెడ్డి సాయిరెడ్డి, వెన్నంపల్లి నారాయణ, అమృత ప్రభాకర్, మంతెన శ్రీధర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్'

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి గండికోట సురేష్**

**సూర్య కరీంనగర్**




సమస్యల పరిష్కారానికి మానకొండూర్ ఎమ్మెల్యే నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి గండికోట సురేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మానకొండూరు ఎమ్మెల్యే నిర్వహిస్తున్న ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వారి దగ్గరికి వచ్చి పరిష్కరించే అవకాశం నెలకొందన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన యాప్ లో దరఖాస్తులు చేసుకున్న పలువురి సమస్యలు పరిష్కరించడం జరిగిందని చెప్పారు. ఎలాంటి సమస్య అయినా ఈ యాప్ లో దరఖాస్తు చేసుకుంటే అధికారులు సత్వరమే స్పందించి సమస్యను పరిష్కరిస్తారని వివరించారు. అలాగే ఎమ్మెల్యే సైతం ఆ సమస్య పైన ఆరా తీస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం తెలంగాణలోనే మొదటిసారిగా మానకొండూరు ఎమ్మెల్యే చేపట్టడం గొప్ప విషయమని చెప్పారు. ఫిర్యాదు అందిన వెంటనే ఆయా శాఖల అధికారులు బాధితుల దగ్గరికి వెళ్లి సమాచారం పూర్తిస్థాయిలో తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగనుందని, నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతుల సేవలో యువ నాయకుడు మద్దుల ప్రశాంత్



**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామం నుండి మామిడి తోటకు వెళ్లే రహదారి తో పాటు ఆ మార్గంలో ఉన్న పొలాలకు ప్రతినిత్యం రైతులు వెళుతూ ఉంటారు. ఈ వర్షాకాలంలో ఆ రహదారి బురద మయంగా మారి ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయని ముందు చూపుతో ప్రశాంత్ తన సొంత ఖర్చులతో దాదాపు 150 ట్రిప్పుల మొరం పోయించి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తన వంతు సహాయంగా రహదారి ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు రైతులు ప్రశాంత్ సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు దాసరపు లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, సమ్మిరెడ్డి, కోమల్ రెడ్డి, సంపత్, రాజిరెడ్డి, కుమార్, కొండల్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం సమగ్రంగా అమలు చేయాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్**

**సూర్య కరీంనగర్ టౌన్**



కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టం సమగ్రంగా అమలు చేయాలని ఉపాధి హామీ పనులు సంవత్సరానికి 200 రోజులు కల్పిస్తూ రోజుకి 600 రూపాయలు కూలీ వేతనం ఇవ్వాలని కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని పెండింగ్ బిల్లులు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా సమయ కార్యదర్శ సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. శుక్రవారం ముకుంద లాల్ మిశ్రా భవన్ లో జిల్లా ఆఫీస్ బేరర్స్ మీటింగ్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపెల్లి అజేయః అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తుందని సంవత్సరం సంవత్సరం బడ్జెట్ను తగ్గిస్తూ 2025 సంవత్సరాన్ని గాను కేవలం 69 వేల కోట్లు మాత్రమే కేటాయించాలని, దీని ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి పనులు తగ్గిపోతున్నాయని, ఆర్థిక ఇబ్బందులకు వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్నారని సరైన ఉపాధి దొరకడం లేదని ఆకలితో అలమటిస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ పనిలో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానం సంవత్సరానికి 150 రోజులు పనికెల్లి ఇస్తామని రోజుకు 400 కూలి కల్పిస్తామని పట్టణ ప్రాంతాలలో కూడా ఉపాధి పని కల్పిస్తామని చేసిన వాగ్దానం అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్,కనకం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం బేతిగల్ సబ్ స్టేషన్ లో ప్రతి నెల చేయు విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా బేతిగల్, వల్భాపూర్ గ్రామాలలో సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించగలరని అధికారులు కోరారు.

## దుద్దిళ్ల శ్రీనుబాబు ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దుద్దిళ్ల.శ్రీను బాబుని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఇజ్జగిరి లడ్డు రాజు, బర్ల రాజు, ముత్తారం కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి అనవేన తిరుపతి లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దుద్దిళ్ల శ్రీను బాబు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.

## దివ్యాంగులు ఉపకరణాల కోసం దరఖాస్తు గడువు పోడగింపు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు గడువు జూన్ 27 వరకు పోడగించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని దివ్యాంగుల సౌకర్యార్ధం సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునీకరించిన ఉపకరణాలతో పాటు సాంప్రదాయకమైన ఉపకరణాలను రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో అర్హులైన దివ్యాంగులకు 2025-26 సంవత్సరానికి ఉచితంగా పంపిణీ చేయుటకు తెలంగాణా వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాదు వారి ద్వారా అందించుటకు ఆదేశాలు జారీ చేయబడ్డాయని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. జిల్లా లోని దివ్యాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు https://tsobmms.cgg.gov.in// అనుమ వెబ్ సైట్ నందు జూన్ 27 లోపు అన్ని ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన దివ్యాంగులకు ఉచితముగా ఉపకరణాలు పంపిణి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## రామగిరి మండల సబ్ స్టేషన్ ల సెల్ నెంబర్ లు ఇవే

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి రత్నాపూర్ ఎన్ పిడిసిఎల్ విద్యుత్ ఏఈ సెల్ నెంబర్ మార్పు జరిగింది. విద్యుత్ శాఖ తరపున రామగిరి రత్నాపూర్ ఏఈ కి 8712484366 నూతన నెంబర్ ను ఎన్ పిడిసిఎల్ అధికారులు కేటాయించారు. ఇక నుంచి రామగిరి మండలం లో ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే ఈ నెంబర్ కు ఫోన్ చేయాలనీ ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి తెలిపారు. బేగంపేట 33/11 కేవీ సబ్ స్టేషన్ సెల్ నెంబర్ : 8712484365, బేగంపేట లైన్ ఇన్స్పెక్టర్ 8712484367, బేగంపేట లైన్ మెన్ 8712484368, బేగంపేట సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ 8712484369, రామగిరి సబ్ ఇంజనీర్ 8712484370, కల్వచెర్ల 33/11 కేవీ సబ్ స్టేషన్ 8712484371, ముస్త్యాల సబ్ స్టేషన్ 8712484372, ముస్త్యాల లైన్ ఇన్స్పెక్టర్ 8712484373, రత్నాపూర్ లైన్ ఇన్స్పెక్టర్ 8712484374 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు.

## రామగిరి ఎస్ఐగా తాడవేన శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి ఎస్ఐ గా తాడవేన శ్రీనివాస్ నియమిస్తూ శుక్రవారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన గోదావరిఖని వన్ టౌన్ లో పని చేస్తూ రామగుండం సిసిఆర్ బి కి బదిలీ అయ్యారు. తదనంతరం సెంటినరీ కాలనీ లోని రామగిరి పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. కాగా ఇక్కడ పనిచేస్తున్న పెట్టం చంద్రకుమార్ ను రామగుండం సిసిఆర్ బి కి బదిలీ చేశారు. ఈయన 12.08.2024 న రామగిరి పోలీస్ స్టేషన్ లో విధులలో చేరారు. 10 నెలలలోనే బదిలీ అయ్యారు. రామగిరి మండలం లో నిక్కచ్చిగా పనిచేసే అధికారిగా పేరొందారు. ఇటీవల కాంగ్రెస్ లో రెండు వర్గాల మధ్య జరిగిన గొడవతో ఈయనపై బదిలీ వేటు పడినట్లు తెలిసింది.

# “నషా ముక్త్ భారత్ అభియాన్“ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

## - అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో ఈనెల 26 వరకు నిర్వహించనున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. ఈనెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది.





ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పని చేస్తూ కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాల్లో, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని అన్నారు. మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని పాఠశాలల్లో ప్రదర్శించాలని, వివిధ టోల్ ఫ్రీ నెంబర్ లపై ప్రచారం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈనెల 26 వరకు జిల్లాలో నిర్వహించనున్న ర్యాలీలు, అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, సీఐ పుల్లయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, సిడిపిఓ శ్రీమతి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, డిసిపిఓ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ రవీందర్ రావు, డాక్టర్ భూంరెడ్డి కుటుంబాలను

# పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

## - బీజేపీ కార్యకర్తలకు పరామర్శ

**సూర్య కరీంనగర్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో పర్యటించారు. ప్రముఖ వైద్య నిపుణులు, ఎంతో మందికి వైద్య సేవలందించిన డాక్టర్ సీహెచ్. రవీందర్ రావు ఇటీవల మరణించిన నేపథ్యంలో కోరెం గ్రామంలోని రవీందర్ రావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు కరీంనగర్లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన డాక్టర్ భూంరెడ్డి నివాసానికి వెళ్లారు. ఆయన చిత్రపటానికి పూలమాల



వేసి నివాళులు అర్పించారు. భూంరెడ్డి కుమారుడితోపాటు కుటుంబసభ్యులను పరామర్శించారు. డాక్టర్ భూంరెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది పేదలకు వైద్య సాయం అందించిన డాక్టర్ భూంరెడ్డి, డాక్టర్ రవీందర్ రావుల మరణం బాధాకరమని ఈ సందర్భంగా బండి సంజయ్ పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రముఖులు బూర్ల దక్షిణామూర్తి మాత్రుమూర్తి ఇటీవల మరణించిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడులోని వారి నివాసానికి వెళ్లారు. దక్షిణామూర్తిని పరామర్శించారు. అట్లాగే ఇటీవల మరణించిన కరీంనగర్లోని గాయత్రినగర్ బీజేపీ బూత్ అధ్యక్షులు వెంకటరమణ కుటుంబాన్ని, ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డ చర్లబూత్కూర్ బీజేపీ కార్యకర్త జడ కుమార్‌లను సైతం కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు.

## 56వ డివిజన్ భాగ్యనగర్‌లో బిజెపి రచ్చబండ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగర బిజెపి పశ్చిమ జోన్లోని 56వ డివిజన్, 37వ డివిజన్ శక్తి కేంద్రం ఇన్చార్జీలు ఏన్నం ప్రకాష్, వరాల దేవేందర్ ఆధ్వర్యంలో శనివారం భాగ్యనగర్‌లో రచ్చబండ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశముఖ్య అతిథిగా హాజరైన బిజెపి నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ శానగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనలో భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా, వేగంగా అభివృద్ధి చెందుతూ దేశ ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న మోడీ గారికి భారత ప్రజలు జేజేలు పలుకుతున్నారని తెలిపారు, పశ్చిమ జోన్ మాజీ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని అన్నారు, ఎన్నం ప్రకాష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవలని బూత్ స్థాయి నుండి కార్యకర్తలు కష్టపడి పని చేయాలని తెలిపారు. సమావేశంలో సీనియర్ కార్యకర్తలు బండారీ శ్రీనివాస్, కొంగల రాజిరెడ్డి, పాశం నరసింహారెడ్డి, బూత్ అధ్యక్షులు గోలి సత్యనారాయణ రెడ్డి, గాదగోని రమేష్, ఆకారపు శ్రీనివాసరెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజు, మెరుగు పరశురాము, వంగల రవీందర్, ముదిగంటి ప్రవీణ్, కుసుంబ ఆదర్శ్, మురళి మనోహర్, తాడూరి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపు

## పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పిఓఎం సిహెచ్ డాక్టర్ సన జవేరియాతో కలసి పట్టణ ఆరోగ్య కేంద్రము బుట్టి రాజా రామ్ కాలనీలో శుక్రవారము జరుగుతున్న ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపు పరిశీలించి అక్కడికి వచ్చిన మహిళలకు వారికి అందుతున్న వైద్య సేవలు సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేందుకు సంబంధించిన సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రం యొక్క హాజరు పట్టిక, రికార్డులను తనిఖీ చేసి, లేబరేటరీని, ఫార్మసీ స్టోర్స్‌లో మందుల నిల్వలను, పేషెంట్లకు పంపిణీ చేస్తున్న మందులను పరిశీలించడం జరిగింది. ఎన్‌సిడి క్లినిక్‌లోని అధిక రక్తపోటు, డయాబెటిస్ రోగులను పరీక్షిస్తున్న విధానాన్ని వివరాలను తెలుసుకొని వారికి పంపిణీ చేసిన మందుల వివరాల నమోదు రికార్డులను పరిశీలించడం జరిగింది. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులో హాజరైన మహిళలతో మాట్లాడుతూ అందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య మహిళ క్యాంపులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. తర్వాత ఆరేపల్లి బస్తీ దావాఖాన సందర్శించి హాజరు పట్టిక, ఎన్సిడి రికార్డులను, ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిఓఎంసి హెచ్ డాక్టర్ సనజ వేరియా, బుట్టి రాజా రామ్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లావణ్య, ఆరేపల్లి బస్తీ దవాఖానా వైద్యాధికారి డాక్టర్ రవళి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం చెర్ల బూత్కూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముల్కనూర్ గ్రామానికి చెందిన చిలివేరి ఏ బొంగొని అఖిల మృతి చెందింది. మృతురాలి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం మృతురాలి భర్త శ్రీకాంత్ వెదురుగట్ట నుండి ముల్కనూర్‌కు తన భార్యతో వెళ్తున్నపుడు మోటార్ సైకిల్‌ని అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్లన అఖిల కిందపడి తలకు తీవ్రగాయం అయ్యింది. ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్లేసరికి డాక్టర్ చనిపోయినట్లు తెలిపినారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసమని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత అన్న ప్రసాద వితరణ

**సూర్య కరీంనగర్**



లయన్స్ ఇంటర్నేషనల్, జిల్లా 320 జి వారి ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి రోజు ఆసుపత్రికి వచ్చే పేషంట్లకు, పేషంట్ల బంధువులకు మా యొక్క క్లబ్ సభ్యులు, ఇతర దాతల సహాయంతో రోజూ దాదాపు 200 మందికి ఉచిత అల్పాహారం, ఉచిత అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఇలా ఇప్పటివరకు 2 లక్షల 50 వేల మందికి ఉచిత అల్పాహారం, ఉచిత అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. దీనిని జూలై, 2023లో అప్పటి గవర్నర్ లయన్ హనుమాండ్ల రాజిరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం గత 721 రోజులుగా ఏ ఒక్క రోజు కూడా క్రమం తప్పకుండా అవసరార్థులకు ప్రతీ రోజు అందించడం జరుగుతుంది. ఇట్టి ఈ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంనకు చీఫ్ కో ఆర్డినేటర్‌గా లయన్ రావికంటి క్రిష్ణ కిషోర్ బాధ్యత వహిస్తూ నిరాటంకముగా కొనసాగించడం జరుగుతుంది.

## రైతు భరోసా నిధులు జమ

### - రైతుల కళ్ళల్లో ఆనందం

**సూర్య, వీణవంక**



రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సహాయం కింద అందించే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందని జమ్మికుంట మార్కెట్ కమిటి డైరెక్టర్ రషీద్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలలో ఎకరానికి రూ.6000 చొప్పున జమ చేయడం జరిగిందని అన్నారు. సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా విడుదల చేశారన్నారు. వర్షాకాలం రైతు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ కావడం వల్ల రైతుల కళ్ళలో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈనెల 21వ తేది శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు హుజురాబాద్ ట్రాన్స్ కో టౌన్ ఏఈ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తం హుజురాబాద్ పట్టణం మొత్తం, కొత్తపల్లి, బోర్నపల్లి, సింగాపూర్ ఫీడర్‌లలో ఉదయం 8.30ల నుండి 10.30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య కరీంనగర్**





కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి సిబ్బంది బావుపేటలో పెట్రోలింగ్ చేయుచుండగా ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లు ఖాజీపూర్ గ్రామ శివారులోని మానేరు వాగులో నుండి అక్రమంగా ఇసుకను తమ ట్రాక్టర్లలో దొంగిలించుకుని వారి యజమానులు చెప్పిన విధంగా ఎక్కువ ధరకు అమ్ముకొనుటకు పోవుచుండగా కొత్తపెల్లి పోలీసులు అట్టి ట్రాక్టర్లుని పట్టుకొని విచారించగా వారి వద్ద ఎలాంటి అనుమతులు లేనట్లు గుర్తించి వారిపై కొత్తపల్లి యస్.ఐ క్రిమినల్ కేసును నమోదు చేసి అట్టి డ్రైవర్లను మరియు ఓనర్లను తహసీల్దార్ కొత్తపల్లి ముందు బైండ్ ఓవర్ చేయనైనది. ఎవరైనా అక్రమంగా ఇసుకను దొంగలించి తరలించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకొనబడతాయని వారిని హెచ్చరించడమైనది.

# మండల అధ్యక్ష పదవి పట్ల ఊగిసలాట..!

## - నాయకుల్లో నైరాశ్యం..కార్యకర్తలు అయోమయం - బిజెపి అధిష్టానం స్పందించాలంటున్న కార్యకర్తలు

**సూర్య,రాయికల్ 3**

అటు కేంద్రంలో దేశాన్ని పాలించే పార్టీగా,ఇటు రాష్ట్రంలో అధికార పార్టీకి గట్టి ప్రతిపక్ష పార్టీగా ఉన్న జాతీయ పార్టీ బీజేపీ క్షేత్ర స్థాయిలో నాయకులను తయారు చేయడంలో అనుకున్న స్థాయిలో ముందుకు వెళ్లడం లేదని కార్యకర్తలు,అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.జగిత్యాల జిల్లాలో బీజేపీ పార్టీకి అభిమానులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ పార్టీకి అధికారాన్ని అందివ్వడంలో నాయకులు,కార్యకర్తలను కార్యోన్ముఖులుగా తయారు చేయడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.జగిత్యాల నియోజకవర్గం లో జగిత్యాల పట్టణంతో పాటు,రూరల్,రాయికల్,సారంగాపూర్ కలిసి ఉండగా బీజేపీ పార్టీకి కార్యకర్తలు,అభిమానులు చాలా ఉన్నప్పటికీ అపదల్లో కార్యకర్తలకు అండగా ఉండడానికి,గ్రామాల్లో సర్పంచులు,ఎంపీటీసీలు, కౌన్సిలర్లు గెలిపించడానికి సరైన అధినాయకత్వం లేదనే ఆందోళనలో గ్రామీణ,పట్టణ కార్యకర్తలు నిరుత్సాహంలో ఉన్నారు.కాగా నియోజకవర్గంలో అతిపెద్ద మండలం గా ఎక్కువ మంది కార్యకర్తలు ఉన్న రాయికల్ మండలం కు అధ్యక్షుడు ఎంపిక చేయడంలో బీజేపీ అధిష్టానం ఊగిస లాడుతుంది.

**- మండల అధ్యక్ష పదవి పట్ల ఊగిసలాట..**

నియోజక వర్గం లో బీజేపీ పార్టీకి అధిక సంఖ్యలో కార్యకర్తలు,అభిమానులు ఉన్న రాయికల్ మండలం కు అధ్యక్షుడు నియమించడంలో అధిష్టానం అలసత్వం వహిస్తున్నదని సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఓ పక్క స్థానిక సంస్థల ఎన్నికలకు అటు అధికార పార్టీ,ప్రతి పక్ష పార్టీ నాయకులు గ్రామాల్లో పట్టణాల్లో కార్యకర్తలను సమాయత్తం చేస్తుంటే,బీజేపీ పార్టీ నాయ కులు కార్యకర్తలను ఉత్తేజ పరిచే విధంగా పార్టీ కార్యవర్గాన్ని ప్రకటించడం లేదని నిరాశ చెందు తున్నారని పలువురు మండల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తు న్నారు.మండల అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారిలో ఆశావాహులు చాలామంది ఉన్నప్పటికీ,అధిష్టానం మాత్రం అధ్యక్షుడు ఎంపికలో ఆలస్యం చేయడంతో కార్యకర్తల్లో నిరాశ,నాయకుల్లో అయోమయం నెలకొం ది.ఇప్పటికైనా బీజేపీ అధిష్టానం స్పందించి వెంటనే మండల అధ్యక్షుడిని నియమించాలని వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు.

# బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు ఫోన్ ట్యాప్ చేసినట్లు నిర్ధారణ

## - ప్రవీణ్ రావుకు ఫోన్ చేసిన సిట్ పోలీసులు - నోటీసులు పంపిస్తాం... వచ్చి వివరణ ఇవ్వాలని సమాచారమిచ్చిన జూబ్లిహిల్స్ పోలీసులు

**సూర్య కరీంనగర్**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అనేక మంది రాజకీయ నేతల ఫోన్లను ట్యాప్ చేశారనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫోన్ ట్యాపింగ్ పై విచారణ చేస్తున్న సిట్ బ్రుందం బండి సంజయ్ ఫోన్ ను కూడా ట్యాప్ చేసినట్లు గతంలోనే నిర్ధారించింది. తాజాగా ఆయన వ్యక్తిగత సిబ్బంది, సన్నిహితుల ఫోన్లను సైతం ట్యాప్ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. శుక్రవారం సిట్ పోలీసులు బండి సంజయ్ కేంద్ర మంత్రి సంజయ్ ప్రధాన అనుచరుడు, బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు ఫోన్ ట్యాపింగ్ అయినట్లు నిర్ధారించారు. ప్రవీణ్ రావు కు కొద్దిపాటి క్రితం ఫోన్ చేసి “మీరేం చేస్తుంటారు? గతంలో మీ ఫోన్ ట్యాప్ చేశారు. మీకు నోటీసులు పంపిస్తాం. విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. అందుబాటులో ఉండండి” అని పేర్కొన్నారు. బోయినిపల్లి ప్రవీణ్ రావు తొలి నుండి బండి సంజయ్ వెన్నంటి ఉన్నారు.



బండి సంజయ్ 3సార్లు ఎమ్మెల్యేగా, 2సార్లు ఎంపీగా, కార్పొరేటర్ గా పోటీ చేసిన సమయంలో సంజయ్ రాజకీయ వ్యవహారాలను చూసేవారు. గత కొన్నేళ్లుగా బండి సంజయ్ వ్యక్తిగత సహాయకుడిగా, బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజవర్గ కన్వీనర్ గా కొనసాగు తున్నారు. నియోజకవర్గ పర్యటనలు, వివిధ కార్యక్రమాల అమలు బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. ప్రవీణ్ రావుతోపాటు సంజయ్ వ్యక్తిగత సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ అయిన నేపథ్యంలో పోలీసులు త్వరలోనే వారికి కూడా నోటీసులు జారీ చేసి సాక్షులుగా పిలిచి విచారించాలని భావిస్తున్నట్లు సిట్ వర్గాలు తెలిపాయి.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి

## - మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి

**సూర్య మానకొండూర్**

అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ద్వారా గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి పర్చేందుకు కృషి చేస్తున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మానకొండూర్ మండలంలోని ఊటూరు,రంగపేట, లక్ష్మీపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో వివిధ శాఖల ద్వారా నిధులు మంజూరు చేయిస్తున్నట్టు చెప్పారు. చేపట్టిన పనుల్లో జాప్యం జరగకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకందారులకు ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి హామీలను ఇప్పటికే అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రజల నుంచి డిమాండ్ లేనప్పటికీ వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదని ఆయన చెప్పారు. త్వరలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతీ యువకులకు రుణాలు ఇప్పించే కార్యక్రమాన్ని చేపడుతుందని ఆయన వివరించారు. ఆ వెనువెంటనే కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టనున్నదని ఆయన చెప్పారు.మానకొండూర్ మండలం ఊటూరు గ్రామంలో జడ్పీ నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రైన్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రారంభించారు. అలాగే ఎన్ఆర్ఈజీఏ నిధులు రూ.75 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, ఎస్సీ కాలనీలో ఎస్డీఎఫ్ నిధులు రూ.8 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. రంగపేట గ్రామంలో ఎన్ఆర్ఈజీఏ కింద 25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. లక్ష్మీపూర్ గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని



ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, పంచాయతీరాజ్ డీఈ రవిప్రసాద్, ఏఈ వెంకన్న, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,ద్యావ శ్రీనివాస్ రెడ్డి,గోపు శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, కోండ్ర సురేష్, కనకం అశోక్,బొంగొని సునీల్ గౌడ్, ఎడ్ల శ్రీధర్, సాయిరి దేవయ్య,బుర్ర శ్రీకాంత్ కనకం కుమార్,తదితరులు పాల్గొన్నారు..




# వన్ ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వన్ ఆసుపత్రిలో కరువైన శాస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆస్పత్రి సిటీ సర్జన్ డాక్టర్ తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలియజేశారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామానికి చెందిన గాజంగి రాజశేఖర్ (46) గత రెండు సంవత్సరాలుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం అనేక ఆసుపత్రులు తిరిగాడ ని తెలిపారు. హైదరాబాదు లోని ఆస్పత్రులను సంప్రదించగా అక్కడ కూడా ఈ కేసును తీసుకోలేద ని , అంతటి ఇష్టమైన కేసు ను తా ము టేకప్ చేశామని తెలిపారు. తీవ్రమైన చాతినొప్పి శ్వాస తీవసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వెంటనే ఆయన కుటుంబ సభ్యులు తమ ఆసుపత్రికి తీసుకురాగా అతనికి అవసరమైన వైద్య పరీక్షలన్నీ చేశామని తెలిపారు. సుమారు 12 నుంచి 14 గంటల పాటు శ్రమించి ఓపెన్ హార్ట్ సర్జరీ తో పాటు రెండు వాల్వులను రీప్లేస్మెంట్ చేశామని తెలిపారు. ప్రస్తుతం పేషంట్ కోరుకున్నాడని చాతి నొప్పి శ్వాస ఇబ్బందులు ఏమీ లేవని తెలిపారు. ఈ ఆపరేషన్ లు ఆరోగ్యశ్రీ పథకంలోనే చేశామని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ గోవింద్ యాదవ్ డాక్టర్ ప్రత్యూష ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

## - జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని లింగంపేట్ లో పరిశీలించిన జిల్లా కలెక్టర్ సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. రాబోయే 3 నెలల పాటు పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పారిశుద్ధ్య కమిటీలలో వైద్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తల దగ్గర అన్ని విధాల మందులు జ్వరం దగ్గు సీజనల్ వ్యాధులు సంబంధించి ప్రజలకు అవసరమైన మేర అందించాలని అన్నారు.జూన్ 25 నాటికి జిల్లాలోని అన్ని మండలాల్లో ఆర్.ఎం.ఓ లు సీజనల్ వ్యాధులకు అందించాల్సిన వైద్యం పట్ల సమావేశాలు నిర్వహించాలని వైద్యశాఖ అధికారులు స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో అధికంగా కేసులు వచ్చిన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండు పిన్నుపై యోగ ఆసనం వేస్తున్న మహిళ విగ్రహం తయారు

## - సూక్ష్మ కళాకారుడి ప్రతిభ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**





జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు గౌరవ డాక్టరేట్ గ్రహీత తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందిన కళాకారుడు డాక్టర్ గుర్రం దయాకర్ ప్రతి ఒక్కరు యోగా చేయాలి ఆరోగ్యంగా ఉండాలని యోగా గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా ఒక ప్రత్యేకమైన విగ్రహాన్ని తయారు చేస్తుంటారు. ఈసారి గుండు పిన్నుపై ఒంటికాలుతో నిలుచొని నటరాజు, బ్యాలెన్సింగ్ యోగ ఆసనం చేస్తున్న మహిళ విగ్రహాన్ని తయారు చేశారు. ఈ విగ్రహం తయారీకి గుండు పిన్ను, మైనము, పెన్సిల్ కలర్స్, విగ్రహ తయారీకి 10 గంటల సమయం పట్టింది అన్నారు.

# క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేములవాడ పట్టణంలో మినీ స్టేడియంను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందనీ తెలిపారు. మన ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీటవేస్తోందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం, చందుర్తి మండలం మూడపల్లి వద్ద మినీ స్టేడియం నిర్మాణం, సిరిసిల్ల పట్టణంలో మినీ స్టేడియంలో నిర్మాణం కోసం స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు.ఎల్లప్పుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిదిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తున్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు జీవితంలో ఏమైనా సమస్యలు



ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. శివ సేన రెడ్డి మాట్లాడుతూ తన స్పోర్ట్స్ చైర్మన్గా నియామకం అయిన నాటి నుండి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గం లో మినీ స్టేడియాలో నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నారు. వారి కృషి ఫలితంగా నేడు వేములవాడ నియోజకవర్గంలో రెండు స్టేడియాలు మంజూరు అయ్యాయి. గత ప్రభుత్వం క్రీడాకారులను క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదని, వారు 10 సంవత్సరాల కాలంలో క్రీడలకు 400 కోట్లు కేటాయిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో 11 నెలల్లోనే 800 కోట్లు కేటాయించడం జరిగినట్టు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచి గ్రామాల్లో నుంచి ఒలంపిక్ లో ఆడేలా మెరికల్ లాంటి క్రీడాకారులను తయారు చేయనున్నట్లు తెలిపారు. బనకచర్ల పాపం టిఆర్ఎస్ ప్రభుత్వానిదనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గోదావరి జలాల వాటా విషయంలో అడ్డుకున్నది తామే అన్నారు. అబద్దాలు ఆడడంలో హరీష్ రావు దిట్ట, ప్రజలను తికమక పెడుతున్నారు. వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బనకచర్ల పాపం ఆనాటి కేసీఆర్ ధని 2016 సంవత్సరంలో కేంద్రంలో అపెక్స్ కమిటీ సమావేశానికి హాజరైంది కేసీఆర్, హరీష్ రావులే అన్నారు.మాజీ సిఎం కేసీఆర్ రాయలసీమను రతనాలసీమగా మారుస్తామని అన్నది అబద్ధమా అని ప్రశ్నించారు.కెసిఆర్, జగన్ మోహన్ రెడ్డిలు గోదావరి జిల్లాల విషయంపై నాలుగు సార్లు సమావేశం ఏర్పాటు చేసి గోదావరి జలాలను తీసుకెళ్లాలని చెప్పింది వాస్తవం కదా అన్నారు. 968 టీఎంసీలు గోదావరి జలాలు మా వాటా మాకు రావాలన్నారు. కాళేశ్వరంను కేవలం ఏటీఎమ్గా వాడుకొని, కాలేశ్వరంతో వారి కుటుంబం బాగుపడిందనీ, కాళేశ్వరం ప్రాజెక్టు చుక్క నీరు వాడకుండానే దేశంలో అత్యధికంగా మన రాష్ట్రంలో మంచి పంటలు పండాయన్నారు. ఆంధ్రపదేశ్ కడుతున్న ప్రాజెక్ట్ లపై బీజేపీ వైఖరికి కిషన రెడ్డి సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## - జిల్లా స్థాయి రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించిన ఎస్పీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలని, ఆదేవిదంగా న్యాయ నిరూపణ జరగాలంటే సరైన,అధారాలు, నేర దర్యాప్తు చాల కీలకమైనదని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. డిజిపి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా స్దాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని గురువారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఎస్పి ప్రారంభించారు. ఈ డ్యూటీ మీట్లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి వివిద విబాగాలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్,హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, పోలీస్



జాగిల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ విభాగాల్లో, ఫోటో వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్విహించబడుతాయి. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానిక చక్కని వేదిక అన్నారు. ఈ యొక్క డ్యూటీ మీట్లో ఉత్తమ ప్రతిభ చూపాలని అన్నారు. జాతీయ స్దాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ విజేతలకు మంచి గుర్తింపు వుంటుందని అన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రాలు,జాతీయ స్ధాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి దోహద పడుతుందన్నారు. పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీలు వెంకట రమణ,రఘు చందర్,రాములు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, రఫీ ఖాన్, శ్రీధర్, సుధాకర్, కరుణాకర్, రవి, సురేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

## - అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా గుమ్మల గంగన్న

**సూర్య ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం శుక్రవారం ఏర్పాటు జరిగింది.16 కుల సంఘాల సభ్యుల సమావేశం అనతరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా గుమ్మల గంగన్న, ఉపధ్యక్షుడీగా దుంపెట మహేష్, కోశాధికారి గా పుప్పాల అశోక్, రెటర్గా సందుపట్ల వేణుగోపాల్లు ఎకగ్రివంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు గా కల్లెడ నరేందర్, బెజ్జరపు శ్రీనివాస్, అరె మల్లయ్య,



లంక సురేష్, అక్కపెల్లి రాజేంధర్, మాలేపు రాకేష్, గోడిసెల వెంకటేష్, రెడ్డవేన రాజశేఖర్, బస రాజమల్లు, పట్నం రాములు, అల్లెపు చిన్న నర్సయ్య, ఇజాపు రాజ గంగారాంలు నియమకం అయ్యారు. అనతరం గ్రామంలోని అతిపురతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలయంలో ప్రత్యేక పుజలు నిర్వహించారు. నుతనంగా ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగ నుతనంగా నియమకం అయిన కార్యవర్గం సవత్సరం పాటు పనిచేస్తుంది.

# పెద్దమ్మ-దుర్గమ్మ సేవలో ఏనుగు మనోహర్ రెడ్డి

**సూర్య, వేములవాడ**



వేములవాడ ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న బోనాల పండగ మహోత్సవంలో భాగంగా పెద్దమ్మ-దుర్గమ్మ అమ్మవార్లను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి దర్శించుకున్నారు. వారి వెంట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైరి సతీష్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థం రాజు, మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, నిమ్మ శెట్టి విజయ్,నరాల శేఖర్, సిరిగిరీ చందు, జోగిని శంకర్, కొండ కనుకయ్య, కందుల క్రాంతి, గుడిసె దేవరాజు,బాబు, పిల్లి శ్రీకాంత్, గొట్టం దేవయ్య, రాజు, సిద్దు తదితరులు ఉన్నారు.

# పుట్టినరోజు సందర్భంలో మొక్కలు నాటిన వందన

**సూర్య బోయినపల్లి**




గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన హరిత సేనలో భాగంగా బోయినపల్లి మండలం తడగొండలో వందన పుట్టినరోజు పురస్కరించుకొని వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ సమాజం బాగుండాలని భావితరాల భవిష్యత్తు కోసం మంచి కార్యక్రమం ప్రారంభించారు. దానికి మనవంతుగా మొక్కలు నాటి వాటిని కాపాడాలని కోరుకుంటూనను. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందం రమేష్, జాహ్నవి, శ్రీను,శశి,హాయని,అనన్య, హరిత సేన సభ్యులు బత్తిని కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లలు దాటినా పెరిగిన ఊరిపై తరగని ప్రేమ

## - శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి రూ 1,01,116 అందజేత

## - ఎన్నారై సిరినేని శ్రీధర్ రెడ్డి

**సూర్య గంభీరావుపేట**



ఎల్లలు దాటినా పుట్టి పెరిగిన అమ్మమ్మ ఊరు మీద ప్రేమ తరగలేదు. విదేశాల్లో స్థిరపడినా పెరిగిన పల్లెను మరువ లేదు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటలోని అమ్మమ్మ ఇంటిలో పెరిగి అత్యున్నత స్థాయికి ఎదిగి,రాణిస్తున్నా వీలు దొరికినప్పుడల్లా అమ్మ మ్మ ఊరికి సేవ చేస్తున్నాడు. సిరినేని శ్రీధర్ రెడ్డి అమెరికాలో స్థిరపడ్డాడు. మల్లారెడ్డిపేటలో పెరిగిన అమ్మమ్మ ఊరుపై మమకారంతో ఆలయ, గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్నాడు. అమ్మమ్మ తాతయ్య పెద్ది రాజవ్వ వెంకయ్యల జ్ఞాపకార్థం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానానికి రూ 1,01,116 లను అందజేశారు. అంతేకాకుండా గతంలో గజ స్తంభాల నిర్మాణానికి 25 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన శ్రీధర్ రెడ్డిని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఎన్నారై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పెరిగిన ఊరుకు ఎంత సేవ చేసినా తక్కువేనని,గ్రామస్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి ఇప్పటికే నాకు తోచినంత సహాయం చేసిన, అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానని, గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తున్నాని, రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ మణిదీప్ రెడ్డి, కమిటీ సభ్యులు రామచంద్రం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**సూర్య పెగడపల్లి**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరాలకు అనుగుణంగా వసతులు కల్పిస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తుందని ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని లింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం గల్ఫ్ ఫౌండేషన్ భీమ్ సాగర్ మిత్రమండలి ఫెడరేషన్ ఆధ్వర్యంలో బెల్టులు, బూట్లు, టైలు విద్యార్థులకు ఎంపీడీవో చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, విద్యార్థులు తల్లిదండ్రులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన చేస్తారని, ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుసాల తిరుపతి, హనుమాన్ శేఖర్, కాశెట్టి వీరేశం, ఉపాధ్యాయురాలు అల్లాడి భారతి, పంచాయతీ సెక్రెటరీ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ సవరణ బిల్లు రద్దుకు సంఘటితంగా ఉద్యమిస్తాం

**- టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల అర్బన్**

పెన్షన్లకు కోతలు పెట్టే కేంద్ర ప్రభుత్వము లోక్ సభ లో ఆమోదించుకున్న పెన్షన్ సవరణ బిల్లు రద్దుకు సంఘటితముగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ కార్యాలయంలో "పాత పెన్షన్ దారులకు హాని చేసే బిల్లు సవరణ ను రద్దు చేసుకోవాలి "అనే విషయంలో తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెగా మెమో రాండంను సమర్పిస్తూ రాష్ట్రపతికి పంపాలని కోరామన్నారు. ఈ సందర్భంగా టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక బిల్లులో భాగంగా లోక్ సభలో గుట్టు చప్పుడు కాకుండా పెన్షన్ సవరణ బిల్లును కేంద్రం ఆమోదింప జేసుకోవడం పాత పెన్షన్ దారులకు గొడ్డలి పెట్టుగా పేర్కొన్నారు. పెన్షనర్లను పాత, కొత్త పెన్షన్ దారులుగా విడదీయడం ఈ



బిల్లులోని ముఖ్య విషయమన్నారు. ఈ బిల్లులోని సవరణల ద్వారా వేతన సవరణల ఫలితంగా వచ్చే లాభాలను వేతన కమిషన్ సిఫార్సులు అమలైన తేదీ తర్వాత పదవీవిరమణ పొందిన ఉద్యోగులకే వర్తిస్తాయి. ఆ తేదీకి ముందు రిటైర్ అయిన పెన్షనర్లకు పేకమిషన్ చేసిన సిఫార్సు చేసిన లాభాలు వర్తించవు. పెన్షన్ హక్కులు, లాభాలు ఎవరికి వర్తించాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుంది . పెన్షనర్లను పదవీవిరమణ తేదీ ఆధారంగా వేరు చేయడం ఆసమంజసమని గతంలో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని, ఈ సవరణ బిల్లు ఆతీర్పును నిర్వీర్యం చేసేలా ప్రభుత్వంకు అధికారం కల్పిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లు చట్ట రూపం లోకి రాగానే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తే పెన్షనర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్లకు కోతలు పెట్టె కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లతో పాటు,అఖిల భారత స్థాయిలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు సంఘటితమై దేశ వ్యాప్తంగా సుదీర్ఘ ఉద్యమాన్ని సాగించాల్సిన అవసరం ఉందని పెన్షన్ సవరణ బిల్లును రద్దు చేయాలని జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కొయ్యడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మెట్పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు,జిల్లా, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరిదేవాలయంలో కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణం లోని చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం అమ్మ వారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించబడతాయని మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు. ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న,ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, అర్చకులు చిలుకముక్కు నాగరాజు, చిలక ముక్కు విష్ణు ఆచార్య, మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, గీత, లత, జయశ్రీ, సంధ్య, శ్రీనిజ, తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్‌కు టెలివిజన్ బహుకరణ

**సూర్య కోరుట్ల రూరల్**




మహిళా లయన్స్ క్లబ్ అయిన కోరుట్ల కోటి నవ దుర్గ వారి ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం క్లబ్ అధ్యక్షురాలు లయన్ పోతని శ్రీ లత స్వయంగా పాఠశాలకు వచ్చి ఆన్రైడ్ టెలివిజన్ బహుకరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు అయిన లయన్ పోతని శ్రీ లత మాట్లాడుతూ ఇలాంటి శిశు మందిరాలు ఎంతో అభివృద్ధి చేయాలని, వీటిలో చదువులతో పాటు మన దేశ సంస్కృతి సంప్రదాయాలతో బాటు దైవ భక్తి మరియు దేశ భక్తి కూడా నేర్పిస్తారని మన దేశానికి ఉత్తమ పౌరులను అందించడంలో ఎంతో ముందుంటారని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ ఆడెపు కమల మాజీ జోన్ చైర్మన్ అల్లాడి శోభ, మరియు  జిల్లా నాయకులు మరో పూర్వ విద్యార్థి లయన్ అల్లాడి ప్రవీణ్ ,మాజీ రీజనల్ చైర్మన్ ఆడెపు మధు, కాబోయే రీజినల్ చైర్మన్, పూర్వ విద్యార్థి లయన్ గుంటుక సురేష్ బాబు,మహిళా లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు లయన్ వనపర్తి రమ్య, లయన్ కుందారపు ప్రేమలత పాల్గొన్నారు. పాఠశాల కోశాధికారి నీలి శ్రీనివాస్ మాట్లాడుతూ క్లబ్ తరపున ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ, ఇలాంటి పాఠశాల అభివృద్ధిలో కూడా క్లబ్ తరపున సేవలు అందిస్తున్నందుకు అందరికీ పాఠశాల ప్రబంధ కారిణి, సమితి పక్షాన ధన్యవాదాలు తెలియ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారానే క్షయ వ్యాధిగ్రస్తులకు చికిత్స

**- జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్**

**సూర్య సారంగాపూర్**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారానే క్షయ వ్యాధి గ్రస్తులకు చికిత్స అందించబడుతుందని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇంపాక్ట్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ప్రభుత్వం నుండి క్షయ వ్యాధి గ్రస్తులకు అందే సహాయాన్ని వైద్య సిబ్బంది అందిస్తారని తెలిపారు. 2030 సంవత్సరం వరకు క్షయ వ్యాధి నిర్మూలన ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి డాక్టర్ రాధ, సిహెచ్ఓ కుద్దూస్, నర్సింగ్ ఆఫీసర్ దామోదర్, సూపర్వైజర్ కిషోర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల

**- టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి హర్షం**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాలకు పెట్టుబడి సాయంగా 70 లక్షల మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులందరి ఖాతాల్లో నిధులను జమ చేయడం పట్ల టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వర్షాకాలం సీజన్‌లో తొలకరి ప్రారంభమై వ్యవసాయ పనులు ముమ్మరమైన తరుణంలో తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలు వర్షాకాలం పంట ఖరీఫ్ సీజన్ కింద పెట్టుబడి సాయం కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న రైతు భరోసా ఆర్థిక సహాయం పథకం కింద సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులను జమ చేయడంతో రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టమైందని శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. అర్హులైన రైతులందరికీ ఖాతాల్లో ఒక్క సీజన్‌కు ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడంతో  అన్నదాతల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతోందనీ,ఈ నిధులను విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ కూలీ ఖర్చులు వంటి పంట పెట్టుబడి అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడతాయనీ టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి తెలిపారు.

## అంగన్వాడీలో సామూహిక అక్షర అబ్యాసం

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి అంగన్వాడీ కేంద్రం 01 పరిధి లోని అంగన్వాడిలో అంగన్వాడీ టీచర్ మంతెన రజిత ఆధ్వర్యంలో శుక్రవారంనాడు ప్రాథమిక పాఠశాల టీచర్లు అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం లోపు పిల్లలను చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను. విన్నవించారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, వనిత, లత,అరుణశ్రీ,ఏ లింగయ్య, కరొబార్ హరీష్,ఆశా వర్కర్ జమున, విమల, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన మాజీ జడ్పీ చైర్ పర్సన్

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం లోని ముటపెల్లి, చింతలూరు,ఒడ్డె లింగాపూర్, రామాజీ పేట్, కుమ్మరిపెల్లి గ్రామాల్లో పలు కుటుంబాలను జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పరామర్శించారు. వారి వెంట రాయికల్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్,పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్,కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయ శ్రీ, మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి,నాయకులు రమపతి రావు,ప్రశాంత్ రావు, రంజిత్,లక్ష్మణ్,వేణు,మహేష్ గౌడ్,గంగారం,రాకేష్,అంజయ్య,సంతోష్ రావు, సత్యం గౌడ్,రామ్ రెడ్డి,బేతి లక్ష్మ రెడ్డి,రవీందర్ రావు,ధారావత్ శ్రీను,అనుపురం రవి,శంకర్ నాయక్,రజినీకాంత్,ఈదుల లక్ష్మణ్, హరీష్, గంగారెడ్డి,సంజీవ్ రెడ్డి,అజయ్,నవీన్,తిప్పి రెడ్డి,నరేష్, రఘు అజర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ వితరణ

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం లోని ఎస్సీ కాలనీ ఎంపీపిఎస్ ప్రాథమిక పాఠశాలకి విధ్యర్ధుల తాగునీటి సౌకర్యం కోసం ఇటివల కీ.శే.బర్మ నాగేష్ జ్ఞాపకార్థం నిర్వహించి క్రికెట్ టోర్నీలో గెలుపొందిన గోదూర్ రాయల్స్ క్రికెట్ జట్టు కు వచ్చిన బహుమతి రుపాయలతో విధ్యర్ధుల అవసరాల కోసం శుక్రవారం గ్రామంలో  గోదూర్ రాయల్స్ క్రికెట్ జట్టు సభ్యులు పాఠశాల కు వాటర్ ప్యూరిఫైడ్ అందచేశారు. ఈకార్యక్రమంలో క్రికెట్ జట్టు సభ్యులు గుడురు శ్రీకాంత్,పాఠశాల ఉపాధ్యాయులు శంకర్, నాయకులు అంకతి రాజన్న,పెంట లింబద్రి, నాంపల్లి వెంకటాద్రి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు భుమిపుజ

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో శుక్రవారం ఇటీవల ఇందిరమ్మ కమిటీ ద్వారా మంజూరు అయిన ఇంటి నిర్మాణం కోసం క్లస్టర్ అదికారి అఖిల్, స్థానిక ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల తో కలిసి లబ్దిదారులు భుమిపుజ చేసుకున్నారు. వేములకుర్తి లో 38 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగ, 14 మంది లబ్దిదారులు భుమిపుజ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న, పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్, బుర్రి ముత్యం, గుమ్మల రమేష్, పెంట లింబద్రి, నాంపల్లి వెంకటాద్రి, తరి రామనుజం,మాలేపు శ్రీనివాస్, కోత్తుర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం" దరఖాస్తుల ఆహ్వానం

- సివిల్స్‌లో ప్రిలిమ్స్ పాసైన తెలంగాణ అభ్యర్థులు అర్హులు
- ఈ నెల 23వ తేదీ నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- మెయిన్స్‌కు ఎంపికైన వారికి రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం
- తొలిసారిగా సింగరేణి కార్మికుల పిల్లలకు రూ.లక్ష చొప్పున సాయం
- సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ప్రకటన



**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశంలోనే ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక ప్రతిబంధకాలను తొలగించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనతో సింగరేణి కాలరీస్ రూపొందించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ శుక్రవారం పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇటీవల విడుదలై సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించేందుకు ఈ నెల 23వ తేదీ నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణులైన సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నట్లు వెల్లడించారు. సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం మంచి ఫలితాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ఈ ఏడాది కూడా మరింత మందికి ప్రోత్సాహం అందించేందుకు దీన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. గత ఏడాది 140 మంది ప్రిలిమ్స్ పాసైన వారికి సాయం అందించగా.. 20 మంది మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి మరో లక్ష రూపాయల సహాయం కూడా అందించామని, వారిలో ఏడుగురు సివిల్స్‌లో సత్తా చాటారని వివరించారు. ఈ ఏడాది కూడా వీలైనంత ఎక్కువ మంది సివిల్స్ లో విజయం సాధించి రాష్ట్రానికి, దేశానికి సేవ చేస్తారన్న విశ్వాసంతో అర్హులైన తెలంగాణ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు సింగరేణి వెబ్ సైట్ www.scclmines.com ను సందర్శించి ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సివిల్స్ మెయిన్స్ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు ఇది ఒక గొప్ప అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో రాజీలేదు...

- పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్

**సూర్య- పెద్దపల్లి రూరల్**

శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని ప్రజల భద్రత రక్షణ కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని పెద్దపెల్లి రూరల్ ఎస్సై మల్లేష్ తెలిపారు.నూతనంగా ఏర్పడ్డ పెద్దపెల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకై పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గతంలో పెద్దపెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 22 గ్రామాలతో పాటు కొత్తగా బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 8 గ్రామాలు అప్పన్నపేట, అందుగులపల్లి, బొంపల్లి, దేవునిపల్లి, రాఘవాపూర్, రంగాపూర్, సబితం, బ్రాహ్మణపల్లి గ్రామాలను కలుపుకుని 30 గ్రామాలు పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తాయని ప్రజలు సమస్యలపై నేరుగా పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఆయన కోరారు. గ్రామాల్లో దొంగతనాలను అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ గ్రామాల్లో కొత్తవారు సంచరిస్తే వెంటనే పోలీస్ లకు సమాచారం అందించాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని కోరారు. గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలోని యువతను టార్గెట్ చేస్తూ సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే కాల్స్ ను స్వీకరించ వద్దని సూచించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ క్రైమ్ కు గురైతే వెంటనే 1930 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తమ పిల్లల్ని గమనిస్తూ మొబైల్ వాడకం తగ్గించేలా చూడాలని తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- పాఠశాలలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్న జిల్లా కలెక్టర్ శ్రీహర్ష

**సూర్య,మంథని రూరల్**



మంథని మండలం ఎక్లాస్పూర్‌లోని ప్రభుత్వ పాఠశాలతో పాటు పలు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలోని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి బోధన చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలలకు వచ్చే పిల్లలందరికీ పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని అన్నారు.పిల్లల హాజరు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, మంథనిలో ఉన్న బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జే.బి.ఎస్ (జూనియర్ బాయ్స్ స్కూల్) లో కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, టాయిలెట్స్ వంటి పనులు నెలన్నర రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈ పీఆర్ అనుదీప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి రూపా దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి మొదటి వర్ధంతిని శుక్రవారం బోయినిపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భం గా రూపా దేవి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కస్తూర్బ గాంధి ప్రభుత్వ పాఠశాలలో రూపాదేవి జ్ఞాపకార్థం విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి వాటర్ కూలర్ ను నాయకులు వన్నెల రమణారెడ్డి, కుస రవీం దర్, భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి,బోయిని ఎల్లేష్, నిమ్మ వినోద్ రెడ్డి, ఏనుగుల అనిల్ అందజే శారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుస రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, సంబ లక్ష్మీరాజాం, అక్కనపెల్లి ఉపేందర్.పిట్టల రమేష్. మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగుల కనుకయ్య, నల్లమోహన్, వంగపెల్లి సత్యనారాయణ రెడ్డి, ఎండి మమ్మద్, సువిన్ యాదవ్మం,డల శ్రీనివాస్, వెంకటేష్. మెరుపుల మహేష్,గుడి రాజశేఖర్ రెడ్డి, పెంద్యాల శ్రీనివాస్ రెడ్డి,ముదం శ్రీనివాస్, గోపాల్ ,మైపాల్ రెడ్డి, నక్క శ్రీకాంత్ ,బోయిని మల్లేశం, గుంటి జలంధర్, బోయిని పరశురాం. కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయు లు, విద్యార్థులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## అధికారి కుటుంబానికి చెక్కు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 సంక్షేమాధికారిగా పని చేసి ఆరోగ్య సమస్యతో ఇటీవల మరణించిన పి.రాజుకి అధికారుల సహకారంతో, అధికారుల సంఘం(సిఎంఓఏఐ) ఆద్వర్యంలో రూ.22.81 లక్షల చెక్కును జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య చేతుల మీదుగా వారి కుమారునికి అందజేశారు. పి.రాజు కుటుంబానికి మనం అందరం అండగా నిలవాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు.అలాగే కంపెనీ ద్వారా వారికి సంబంధించిన ఇతర అలవెన్సులు,తదితర విషయాలు త్వరితగతిన పూర్తి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమములో సిఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ పెద్ది నర్సింహులు, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు & ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, డీజీఎం (పర్సనల్ & అధికార ప్రతినిధి) పి.అరవింద్ రావు, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, ఫైనాన్స్ డీజీఎం వెంకట రామచంద్ర, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఓసీపీ-3 మేనేజర్ భరత్ కుమార్, రక్షణ అధికారి పాపయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఎస్ఇ రమేష్, సీనియర్ పర్సనల్ అధికారి సాయి కృష్ణ, సంక్షేమాధికారి అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్లు నిర్మిస్తున్న ఘనత కాంగ్రెస్ ది

- కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షాకిర్ సిద్ధికి

**సూర్య మెట్‌పల్లి**



గతంలో పేదవారికి రోటి, మకాన్ అని మాజీ ప్రధాని దివం గత నేత ఇందిరాగాంధీ నినాదించి పేద ప్రజలకు ఉచి తంగా బియ్యాన్ని అందించి. ఇండ్లను నిర్మించి ఇచ్చిందని ఇందిరాగాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ పేరుతో ఇండ్లను మంజూరు చేస్తుందని. పేద వారికి ఇండ్లు నిర్మించే ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అర్బన్ కాలనీలో పేద ప్రజలకు మంజూరైన 21 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి షాకీర్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు దివ్య, ఏఈలు తిరుపతి, శరత్, ఇంజనీర్ జాకీర్, సోయబ్, కాంగ్రెస్ నాయకులు మురళి, ఇరుగదిండ్ల శ్రీనివాస్, లక్ష్మమ్మ, లడ్డు, రాములు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుని కలిసిన నాయకులు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రంలో శుక్రవారం జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ వడ్డేపెల్లి రామచందర్‌ను మాజీ ఎంపీపీ కవ్వంపల్లి లక్మి - దుర్గయ్య, లాలపల్లి మాజీ సర్పంచ్ కొండయ్య, బాలి శ్రీనివాస్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## రైతు భరోసా నిధులు జమ

**సూర్య ఎలిగేడు**




రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రైతు భరోసా నిధులు 20 జూన్ 2025 నాటికీ 7039 మంది రైతులకు రూ. 6,57, 27, 502 లను రైతు భరోసా నిధులు వారి వారి రైతుల ఖాతాల్లో జమైనట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమాపతి తెలిపారు.ఆయన ఎఈవోలు గణేష్, సురేష్, శరణ్యలు ఉన్నారు.

# మండలంలో ప్రశాంతంగా ముగిసిన భూభారతి రెవెన్యూ సదస్సులు.

**- మండల వ్యాప్తంగా 2589దరఖాస్తుల స్వీకరణ - 60శాతం సాదాబైనామా దరఖాస్తులు.**

**సూర్య చిగురు మామిడి.**



చిగురుమామిడి మండలంలోని 11 రెవెన్యూ గ్రామ సదస్సులలో శుక్రవారం ఉల్లంపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు విజయవంతం కావడంతో ఉల్లంపల్లి గ్రామంలో 106 దరఖాస్తులు స్వీకరణ జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులు శుక్రవారంతో మండలంలో విజయవంతంగా ముగిసాయి.ఈనెల మూడు నుండి 20వరకు మండలంలోని 11రెవెన్యూ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులను తహసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా 2589దరఖాస్తులను భూసమస్యలు ఉన్న రైతుల నుండి స్వీకరించినట్లు తెలిపారు. ఇందులో దాదాపు 60శాతం దరఖాస్తులు సాదాబైనామ కోసమే రైతులు దరఖాస్తు చేసుకున్నారని తహసిల్దార్ పేర్కొన్నారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15లోపూ మోకపై విచారణ జరిపి,రెవెన్యూ రికార్డుల్లో పరిశీలించి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోపోతే ఈనెల 23నుండి తాహాశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు.రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదని దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని,మీ సేవల ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఉల్లంపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 106 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. భూభారతి రెవెన్యూ సదస్సులు విజయవంతంగా ముగిసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి తహసిల్దార్ రమేష్ ధన్యవాదాలు తెలిపారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం నిరంతరం పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ తాడ స్వరూప రాణి,ఆర్ఐ అరుణ్, రైతులు కానవేని శివకుమార్,జేరిపోతుల శ్రీనివాస్,కొత్త తిరుపతి,రెవిన్యూ ఉద్యోగులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రీ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**సూర్య కోరుట్ల రూరల్**



ఆశ్రి సొసైటీ వ్యవస్థాపకులు అధ్యక్షులు శ్రీ పూర్ణికిషోర్ తమ కుమార్తె పూర్వికా రామ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా ఒక స్ఫూర్తిదాయకమైన సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, జగిత్యాల జిల్లా, కొరుట్ల మండలం నాలుగు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ రోజు చిన్న మెట్ పల్లి లో పంపిణి చేయడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు మొత్తం విలువ సుమారు ముప్పైఐదువేల విలువైన సామాగ్రి పంపిణీ చేయబడిన సామాగ్రి వివరాలు ఏడు వందల ఎనభది రెండు పెద్ద చిన్న విరాత పుస్తకాలను నాలుగు వందల పెన్సిల్స్, నూరు పెన్లు రెండు వందల షార్పనర్లు, రెండు వందల ఇరేసర్లు విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ప్రధానంగా పాఠశాల పిల్లలకు విద్యా పట్ల ఆసక్తిని కలిగించేందుకు, చదువు కొనసాగించేందుకు ప్రోత్సాహం ఇచ్చే ఉద్దేశంతో నిర్వహించ బడింది. గత సంవత్సరం కూడా ఇదే విధంగా సేవా కార్యక్రమం నిర్వహించడమయ్యింది, ఇది ఆశ్రి సొసైటీ సేవా తత్వాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ కార్యక్రమంలో సంది రెడ్డి తిరుపతి రెడ్డి పంచిరి విజయ్ భూమేష్ రెడ్డి సమీర్ రెడ్డి లక్ష్మణ్ పాఠశాల లా ప్రధాన ఉపాధ్యాయులు కిషన్ పిస్కే రమేష్ లు పాల్గొన్నారు .పూర్ణికిషోర్ పేర్కొన్న మాటలు పుట్టినరోజు అంటే కేవలం కుటుంబ వేడుక కాదు అది సమాజానికి వెలుగు పంచే సేవా సందర్భం కావాలి,ఈ మంచి కార్యానికి సహకరించిన అందరికీ ఆశ్రి సొసైటీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తుంది.

## కొడిమ్యాల మండల కేంద్రంలో భూ భారతి సదస్సుకు విశేష స్పందన

**- తహసీల్దార్ మండలోజు కిరణ్ కుమార్**

**- నూట యాభై ఐదు దరఖాస్తులు స్వీకరించిన రెవెన్యూ సిబ్బంది**
**- ముందస్తు ప్రచారం చేసుంటే బాగుండు అంటున్న దరఖాస్తు దారులు**
**- రైతులందరికి తెలిసేలా ముందస్తు ప్రచారం చేసుంటే బాగుండేది అనే భావన**
**- కనీసం రెండు రోజులు అయిన సదస్సు నిర్వహిస్తే మరిన్ని దరఖాస్తులు వచ్చేవని భావన**
**- కొన్ని సమస్యలకు దరఖాస్తు తీసుకోలేదని రైతులు తెలిపారు**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో శుక్రవారం రోజు నిర్వహించిన భూ భారతి సదస్సుకు విశేష స్పందన లభించగా తహసీల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించరు తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే రెవిన్యూ సదస్సుల ద్వారా పరిష్కారించు కునే అవకాశం ఉంటుందన్నారు భూ భారతి చట్టం అమల్లో భాగంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని తహసీల్దార్ రైతులకు సూచించారు రైతుల నుండి రెవిన్యూ సమస్యలకు సంబంధించిన నూట యాభై ఐదు దరఖాస్తులను స్వీకరించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ కరుణాకర్, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి,గ్రామ పెద్దలు, రైతులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం.

**- తహసిల్దార్ వహీదుద్దీన్.**

**సూర్య సారంగాపూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని సారంగాపూర్ తహసిల్దార్ వహీదుద్దీన్ పేర్కొన్నారు. సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3 నుండి 20 వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా వివిధ రకాల సమస్యలపై1269 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన వివరించారు. ఇందులో ఆన్లైన్ నమోదులో సర్వేనెంబర్ మిస్సింగ్ పై 187 దరఖాస్తులు, మ్యుటేషన్ పెండింగ్, కోర్టు కేసులపై 22 దరఖాస్తులు, డిజిటల్ సైన్ పెండింగ్ పై 9 దరఖాస్తులు, ఎక్స్ టెంట్ పై 118 దరఖాస్తులు, పట్టాదారు పాస్ పుస్తకంలో రైతు పేరు కుటుంబ సంబంధీకులు పేరు తప్పుగా నమోదు%ఎ%గురించి 21, నిషేధిత జాబితా నుండి సర్వేనెంబర్ తొలగించుట గురించి 21 దరఖాస్తులు, ప్రభుత్వ భూమి సమస్యలపై 90 దరఖాస్తులు, విరాసత్ చేయుట గురించి 104 దరఖాస్తులు, భూమి స్వభావం ,రకం,భూమి పొందిన స్వభావం గురించి 19 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ వహీదుద్దీన్ వివరించారు.దీంతో పాటు వివిధ రకాలు పేరిట అత్యధికంగా 678 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. రెవిన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ కు నివేదించినున్నట్లు తహసిల్దార్ వహీదుద్దీన్ పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు పరిష్కారమయ్యే సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నేటితో సారంగాపూర్ మండలంలో రెవెన్యూ సదస్సులు ముగిసినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సులు విజయవంతం కావడానికి కృషి చేసిన మండలంలోని ఆయా గ్రామాల రైతులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో పాటు రెవిన్యూ సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు .

## నూకపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా నూకపల్లి అర్బన్ కాలనీలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ స్థల పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్లను కేటాయించిన లబ్దిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలి. అంగన్వాడి, పాఠశాల, ఆరోగ్య కేంద్రం వంటి సదుపాయాల ఏర్పాటుతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయి' అని పేర్కొన్నారు.స్థల పరిశీలన సమయంలో కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి, అవసరమైన ప్రణాళికలను రూపొందించి, పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డబుల్ బెడ్‌రూమ్ పీడీ ప్రసాద్, ఇంజినీరింగ్ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సతీమణి రూపాదేవి వర్ధంతి వేడుకలు

**సూర్య గంగాధర**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి మొదటి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం గంగాధర మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర ప్రజా కార్యాలయంలో రూపా దేవి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రూపా దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గంగాధర ప్రభుత్వ పాఠశాలలో 200 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ గ్రామానికి లైబ్రరీ,ఓపెన్ జిమ్ సెంటర్ మంజూరుకు వినతి

**సూర్య - మానకొండూర్**



మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ లక్ష్మీపూర్ గ్రామంలో గ్రంథా లయంతో పాటు ఓపెన్ జిమ్ సెంటర్ ను మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా మండల కార్యదర్శి బండారి హరీష్, సీనియర్ నాయకులు ఉప్పు రవీందర్, బండారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




## చొప్పదండిలో ఎమ్మెల్యే సతీమణి రూపదేవికి ఘన నివాళులు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సతీమణి స్వర్గీయ మేడిపల్లి రూపాదేవి యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజాన పురం చందు,మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ ఎంపీపీ ఒల్లల కృష్ణాహరి,మార్కెట్ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్, మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్,ముద్దం తిరుపతి గౌడ్,ఆత్మ ఛైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,గుర్రం రమేష్, కడారి శంకర్, మునిగల సుధాకర్,తొడేటి డేవిడ్,మావురపు రాములు,దుస కైలాషపతి, ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్,పతిపాక నరేష్,జక్కుల అనిల్, చుప్పా శ్రీనివాస్,చిలుక సంజీవ్, గుంటి స్వరూప, అధ్యక్షులు,సత్తు శ్రీనివాస్,గన్ను సంజీవరెడ్డి, గడమల్ల గంగారం,జడి రాజు,మచ్చ రమేష్,రవీందర్ రెడ్డి,అనుమాండ్ల సత్యం,పెద్ది రాజేందర్,పెద్ది శ్రీనివాస్,పాలురి ప్రసాద్,కొట్టే చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాస్, కనుమల్ల రాజశేఖర్, ఎలుగు రాజేందర్,కలెపెల్లి అజయ్ బాబు,బండారి రాజేష్,చాంద్ పాషా,ఎండీ రజాక్ పాల్గొన్నారు.

## ముగిసిన రెవిన్యూ సదస్సులు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 3 నుండి 20 వరకు జరిగిన హుజురాబాద్ మండలంలో రెవెన్యూ సదస్సులు శుక్రవారం ముగిసాయి. మొత్తం దరఖాస్తులు 2789 వచ్చాయని, ధర్మరాజు పల్లి లో 12, కనుకుల గిద్దెలో 55, జూపాకలో 52, కాట్రపల్లిలో 138, కందుగులలో 184, పోతిరెడ్డి పేటలో 110, సిర్సపల్లిలో 90, సింగాపూర్ లో 140, తుమ్మనపల్లి లో 219, బోర్నపల్లిలో 91, చెల్పూర్ లో 692, హుజురాబాద్ లో 1006 దరఖాస్తులు వచ్చినట్టు హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్య తెలిపారు.

# ఒలింపిక్ స్ఫూర్తిని కొనసాగించాలి

**- క్రీడల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం - వచ్చే యేడాది అందుబాటులోకి స్పోర్ట్స్ వర్సిటీ 'శాట్' చైర్మన్ శివసేనా రెడ్డి**

**- ఘనంగా ఒలింపిక్ డే రన్**

**సూర్య కరీంనగర్**

క్రీడల పట్ల అవగాహన కల్పిస్తూ పతకాల సాధనే లక్ష్యమైన ఒలింపిక్ స్ఫూర్తిని యువతలో రగిలించాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీల సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ లో శుక్రవారం ఒలింపిక్ డే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శివసేన రెడ్డి మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి క్రీడాకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 860 కోట్లతో విస్తృత కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలో సరికొత్త క్రీడా వాతావరణాన్ని నెలకొల్పేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. దాతలు ముందుకు వచ్చి అందిస్తే వారి పేరును ఆ మైదానాలకు పెట్టనున్నట్లు తెలిపారు.ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ క్రీడాకారులు రాణించేందుకు సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగిస్తూ పతకాలు సాధించేందుకు కొత్తగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పుతుందన్నారు. వచ్చే యేడాది ఈ స్పోర్ట్స్ యూనివర్సిటీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ప్రాంతీయ క్రీడా



పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకై 25 లక్షలు మంజూరు చేసినారు, స్టేడియం అభివృద్ధికై జిల్లా కలెక్టర్ తమ వంతు సహకారం అందించారని తెలిపారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఒలింపిక్ డే రన్ యువతలో నూతన ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. 'సుడా' పరిధిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు చెప్పారు. క్రీడా మౌళిక సదుపాయాల నిమిత్తం సుడా ద్వారా రూ.పది లక్షలు జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి అందించినట్లు చెప్పారు. ఈ రన్ లో పాల్గొన్న క్రీడాకారులకు సుడా తరపున టీషర్ట్స్ మరియు క్యాప్స్ ల ను అందించినట్లు చెప్పారు.
ఒలింపిక్ ఆశయాలను ముందు తరాల వారికి అందించాలని సంకల్పంతో ఈ ఒలంపిక్ డే నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, జిల్లాలోని క్రీడా సంఘాలు, వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో ప్రతి ఏడాది విజయవంతంగా ఈ రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చిన క్రీడలో శిక్షణ పొందాలన్నారు. అనంతరం అతిథులు టార్చ్ ను వెలిగించి క్రీడా జ్యోతిని చేతబూని రన్ ను ప్రారంభించారు. అంబేద్కర్ స్టేడియం నుండి భగత్ నగర్, కలెక్టరేట్, తెలంగాణ చౌక్ నుండి తిరిగి స్టేడియం వరకు ఈ రన్ ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎన్సిసి కమాండెంట్ ఆఫీసర్ కల్నల్ జయంత్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ కృష్ణ , ఆర్డీవో మహేశ్వర్, జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి శ్రీనివాస్ , జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం మొండయ్య, ఆర్టిఏ సభ్యులు పడారి రాహుల్, ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ బుర్ర మధుసూదన్ రెడ్డి , ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, జిల్లా పెటా అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బాబు శ్రీనివాస్ , ఆడెపు శ్రీనివాస్, శంకరయ్య ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్ వ్యాయామ ఉపాధ్యాయులు వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, జిల్లా ప్రైవేట్ పీఈటీల సంఘ బాధ్యులు, స్పోర్ట్స్ స్కూల్ తో పాటు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఆర్మీ బెటాలియన్ , ఎన్సీసీ కేడేట్లు దాదాపు 1000 మంది ఈ రన్ లో పాల్గొన్నారు.

# డబ్బులు చెల్లించే భూమి కొనుగోలు చేశా...

**- అక్రమ రిజిస్ట్రేషన్ అవాస్తవం... - రాజకీయంగా ఎదుగుదల ఓర్వలేక అసత్యపు ఆరోపణలు**

**- తల్లి, కొడుకుపై పరువు నష్టం దావా వేస్తా. - రాఘవపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేష్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం సబ్బితంలో నివాసం ఉండే రాజు శంకరయ్య భార్య, కుమారుడు గురువారం కలెక్టరేట్ ఆవరణ లో తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని రాఘవపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేష్ తెలిపారు. రాఘవాపూర్ గ్రామంలో ఆయన నివాసంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమాన్ పూర్ మండలం గొల్లపల్లికి చెందిన శంకరయ్య అతని అవసర నిమిత్తం కొందరు పెద్ద మనుషుల సమక్షంలో రూ. 10 లక్షలు అప్పు తీసుకున్నాడని వివరించారు. సింగరేణి ఉద్యోగిగా పనిచేసి కొన్న నాలుగున్నర ఎకరాల భూమిని తన అప్పు చెల్లించలేక పెద్ద మనుషుల సమక్షంలో ధర చేసుకుని అమ్మినట్లు తెలిపారు. మొత్తం భూమికి లెక్క ప్రకారం డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేశానని చెప్పారు. నా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేని కొందరు నాపై అసత్య ఆరోపణలు చేయించారని వాపోయారు. శంకరయ్య వద్ద కొనుగోలు చేసిన భూమికి చెల్లించిన వివరాలు ఆధారాలతో సహా అన్ని తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. శంకరయ్య భార్య, కుమారుడు ప్రజల్లో తనను అభాసుపాలు చేశారని వారిపై పరువు నష్టం దావా వేస్తానని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీపై, ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని రంగాపూర్ మాజీ సర్పంచ్ గంట లావణ్య రమేష్ హెచ్చరించారు. తమ కులాన్ని కించపరిచేలా మాట్లాడిన శంకరయ్య భార్య, కుమారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సబ్బితం మాజీ సర్పంచ్ చుంచు సదయ్య తెలిపారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ తోట శ్రీనివాస్, కొండ సుధాకర్, చుంచు పెద్దలు, సందీప్, దయాకర్, సంపత్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



**నా అవసరానికే అమ్ముకున్నా... ఆరోగ్యంగానే ఉన్న**

**- రాజు శంకరయ్య, అమ్మిన వ్యక్తి.**

తాను పూర్తిగా మతిస్థిమితంతో ఉన్నానని, నా అవసర నిమిత్తం వెంకటేష్ వద్ద అప్పు తీసుకున్న మాట వాస్తవమేనని రాజు శంకరయ్య విలేకరుల ముందు తెలిపారు. తనను భార్య, కుమారుడు వేధిస్తూ విపరీతంగా కొట్టారని వాపోయాడు. భార్యకు ఎకరం భూమి పట్టా చేస్తే తనకు తెలియకుండానే అమ్ముకున్నారని, కుమారుని పేరుపై కూడా భూమి రిజిస్ట్రేషన్ చేసినట్లు పేర్కొన్నాడు. ఆడెపు వెంకటేష్ తనకు డబ్బులు ఇచ్చిన తరువాతే భూమి రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. తన భార్య, కొడుకుతో ప్రాణ భయంతో వేరే ప్రాంతంలో బతుకుతున్నానని పేర్కొన్నాడు. తనకు భూమి వారసత్వంగా రాలేదని, కష్టపడి కొన్నానని తెపాడు. సబ్బితంలో రూ. కోటికిపైగా విలువ చేసే ఇంటిలో తన భార్య, కుమారుడు ఉంటున్నారని అన్నారు. నాకేమైనా జరిగితే భార్య, కుమారుడే కారణమని అన్నారు. తాను సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నానని చెప్పారు. మతిస్థిమితం లేదని భార్య, కొడుకు అనడాన్ని ఖండించారు.

# నేడు చొప్పదండిలో వరల్డ్ యోగ డే సందర్భంగా ర్యాలీ

**సూర్య, చొప్పదండి**

నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చొప్పదండి పట్టణంలోని వివేకానంద విగ్రహం నుండి అయ్యప్ప దేవాలయం గుండా రాంలీల మైధానం యూపిఎస్ (గ్రౌండ్) వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆధ్యాత్మిక, సేవా సంఘాల సమితి తెలిపింది. అనంతరం యోగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ యోగా ఆసనాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలందరు పార్టీలకు, సంఘాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేద్దాం అని ప్రకటించారు.ర్యాలీ ఉదయం 6 గంటలకు వివేకానంద విగ్రహం నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు.






# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత, రాయితీ విద్యను అందించాలి..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత, రాయితీ విద్యను అందించాలని టీయూడబ్ల్యూజే(హెచ్143) ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అంకరి ప్రకాశ్, టీయూడబ్ల్యూజే(హెచ్143) జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్‌లు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 451 మంది అక్రిడేటెడ్ జర్నలిస్టులు మరో 200ల మంది వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులున్నారన్నారు. ప్రతీ ఏడాది జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీని కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ నుంచి సర్క్?యులర్ ఇస్తున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లల్లో ఒకరికి ఉచితం, మరోకరికి 50శాతం రాయితీ కల్పిస్తూ సర్క్?యులర్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రతీ జర్నలిస్టు కుటుంబంలో ఇద్దరు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఈ విధానం అమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను వారు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యా శాఖ అధికారులతో మట్లాడారు. జర్నలిస్టు పిల్లలకు ఉచిత, రాయితీ విద్య అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(హెచ్ 143) నాయకులు అర్కూటి మల్లేష్, చిలారాపు కిషన్, తిరి తిరుపతిగౌడ్, మేకల సంతోష్, తిరి సుధాకర్, అనకట్ల ప్రసాద్, తూర్పాటి శ్రీనివాస్, కోయ్యడ తిరుపతియాదవ్, కత్తెర్ల తిరుపతిలు పాల్గొన్నారు.

# సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు యాట ఓదెలు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ (1630/82) అధ్యక్షుడు యాట ఓదెలు అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. హైదరాబాద్ లోని కేర్ బంజారా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఓదేలు శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. కాగా యాట ఓదెలు ఆర్జీ-1 ఏరియా ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ లో జమేదార్ గా విధులు నిర్వహిస్తున్నారు.

# గత ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి

**- జిందం చక్రపాణి**

**సూర్య సిరిసిల్ల టౌన్**

బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన నిధులను తామే మంజూరు చేసినామని చెప్పుకోవడం సిగ్గుచేటని,18 నెలల పాలనలో ఒక్క పైసా తీసుకురాలేదని బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆరోపించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చక్రపాణి మాట్లాడుతూ 12 లక్షలతో నిన్నటి రోజు కాంగ్రెస్ నాయకులు మూడో వార్డులో చేపట్టిన అభివృద్ధి పనులు తామే మంజూరు చేసినట్లు కేకే మహేందర్ రెడ్డి ముఖ్య భూమిక పోషించినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.టిఆర్ఎస్ హయంలో 40 కోట్లు మంజూరి కాగా ప్రభుత్వం మారగానే అట్టి నిధులు పక్కనపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.అభివృద్ధి నిధులపై ఆది శ్రీనివాస్ కు పలుమార్లు విన్నవించినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా గత ప్రభుత్వంలో మంజూరైన 12 కోట్లను మంజూరు చేయించుకొని తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసుకుంటున్నాడని,ఇక్కడ మంజూరైన నిధులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.18 నెలల కాంగ్రెస్ పాలనలో ఇప్పటి వరకు ఏ ఒక్క రూపాయి తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టలేదని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో దార్ల సందీప్,అడగట్ల మురళి, గుండ్లపల్లి పూర్ణచందర్,గడిల సురేష్ కుమార్, ఆకునూరీ శంకరయ్య,గడ్డం భాస్కర్,వెంగళ శ్రీనివాస్,పోరండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

**- ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. శుక్రవారం ఓసిపి-1 ఉపరితల గనిలోని ఎస్ అండ్ డి విభాగం నందు బి.ఇ.ఎం.ఎల్ కంపెనీ కి చెందిన సుమారు రూ.4.91 కోట్ల విలువ గల 6.5 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల నూతన షావెల్ యంత్రాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.



సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, భద్రత తో కూడిన ఉత్పత్తి సాధించుకోవాలని, యంత్రంలో అమర్చిన రక్షణ పరికరాలు అవసరమైనప్పుడు తప్పకుండా వినియోగించి ప్రమాదాలు నివారించాలని కోరారు. యంత్ర మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు, భద్రతా నియమాలు పాటించడం లో అలసత్వం వహించవద్దని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి లోనే ఓసీపీ-1 ముందు ఉంటుందని, మున్ముందు ఇదే ఒరవడిని కొనసాగించాలని కోరారు. అనంతరం ఎస్ అండ్ డి విభాగం ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, ఎన్.శ్రీనివాసరావు, జి.తిరుపతి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎ.ఉదయ్ భాస్కర్, మేనేజర్ రమేష్, అధికారులు జ్ఞానేశ్వర్, నజీర్ అహ్మద్, పిట్ కార్యదర్శులు డి.టి.రావు,జి.వెంకటస్వామి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలి

**- ఏపిఎ జిఎం కొలిపాక నాగేశ్వరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



క్రమం తప్పకుండా రోజువారీ విధులకు హాజరు కావాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో బదిలీ వర్కర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరై ఉద్యోగుల గైర్హాజరుకు గల కారణాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని అన్నారు. ప్రతిరోజు దూర ప్రాంతాల నుంచి విధులకు హాజరు కావడం సరికాదని, సెంటినరీ కాలనీలో నివాస గృహాలు(క్వార్టర్లు) ఖాళీగా ఉన్నాయని, కావున ఈ గనిలో పనిచేసే వారు సెంటినరీ కాలనీ లో ఉన్న క్వార్టర్ల లో నివాసం ఉంటూ విధులకు హాజరు కావాలని సూచించారు. ప్రతి ఉద్యోగి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్లాలని, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సింగరేణి సంస్థకు యువ ఉద్యోగులే బలమని, సింగరేణి భవిష్యత్తులో వీరి పాత్ర కీలకమని అన్నారు. పని స్థలాల్లో ఏవైనా సమస్యలుంటే సంబంధిత అధికారులకు తెలియజేస్తే , సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, మేనేజర్ సునీల్ కుమార్, పిట్ ఇంజనీర్ సాయినాథ్, డిపిఎం గుర్రం శ్రీహరి, సీనియర్ పిఓ రవిచంద్ర, సంక్షేమాధికారి మధు, పిట్ కార్యదర్శులు గంగాధర్, కొమురయ్య,, సాయికృష్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గాజర్ల రవి మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎంపిపి

**సూర్య, సెంటినరీ కాలనీ**



భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో మావోయిస్టు గాజర్ల రవి అంత్యక్రియలు జరిగాయి. ఈ మేరకు రామగిరి మండల మాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన ఆసం మల్లేష్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురి కాగా రేండ్ల శారద కుమారస్వామి పరామర్శించారు. ఆర్ ఎస్ కె అపన్న హస్తం ద్వారా తన వంతుగా మల్లేష్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఏదైనా సహాయం కావాలన్నా నేను ముందు ఉంటానని ఆసం మల్లేష్ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొంకురి పోశం, యాట భూమేష్, సదానందం గౌడ్, ఆసం ప్రభాకర్, రోడ్డు సందీప్, బూడిది సంపత్, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి సీఅండ్ఎండీ ని కలిసిన ఐఎన్ టియుసి ప్రతినిధి బృందం

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్ టియుసి) సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ నాయకత్వంలో శుక్రవారం ఐఎన్ టియుసి ప్రతినిధి బృందం సింగరేణి కాలరీస్ సీఅండ్ఎండీ ఎన్.బలరాం నాయక్ ను కలిసి కార్మికులకు సంబంధించిన సమస్యలపై చర్చించారు. సింగరేణి కార్మికులకు సంబంధించి మారుపేర్ల మార్పు సమస్య గత చాలా కాలంగా పెండింగ్ లో ఉందని, వెంటనే సమస్యను పరిష్కరించి ఆ కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. మెడికల్ బోర్డుల నిర్వహణలో లోపాలు పునరావృతం కాకుండా చూడాలని, మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా డిస్మిస్ కార్మికులకు మరో అవకాశం ఇవ్వాలని, ఉద్యోగం నుంచి తొలగించబడిన మైనింగ్ సిబ్బందికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ లో 100 రోజుల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని సూచించారు. దాదాపు 3,700 మందికి పైగా ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించాలని కోరారు. సింగరేణి ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చూడాలని, ఇప్పటికే కార్మికులు వారి కుటుంబాలు సరిపడా మందులు లేక ఇబ్బందులు పడుతున్నారా విషయాన్ని సీఅండ్ఎండి దృష్టికి తీసుకువెళ్లారు.

మెడికల్ బోర్డు ద్వారా “ఫిట్ ఫర్ సేమ్ డ్యూటీ”గా ప్రకటించబడి, రిటైర్మెంట్‌కు రెండేళ్లలోపు ఉన్న కార్మికులకు వన్ టైమ్ సెటిల్మెంట్ కింద మరొక అవకాశం ఇవ్వాలని ఐఎన్ టీయుసి ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. సీఅండ్ఎండి ని కలిసిన వారిలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లు పి.ధర్మపురి, త్యాగరాజన్, వైస్ ప్రెసిడెంట్ లు దాస్, అక్బర్అలీ, రీజినల్ జనరల్ సెక్రటరీలు ఆల్బర్ట్, సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం తదితరులు ఉన్నారు.

## హుజురాబాద్‌కు ఏటిసి సెంటర్ మంజూరు

**- ఫలించిన ప్రణవ్ కృషి**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటిసి) ను ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్రంలో మొత్తం 46 ఏటిసి సెంటర్లను ప్రభుత్వం మంజూరు చేయగా అందులో హుజురాబాద్ కూడా ఉంది. కాగా హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వం నుండి విద్యాపరంగా ఒక సంస్థను ఏర్పాటు చేయాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కాగా రాష్ట్రంలో 46 ఏటిసి కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించడానికి సంకల్పించగా అందులో హుజురాబాద్ ఉండడం పట్ల ఈ ప్రాంత యువకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హుజురాబాద్ ప్రాంత యువకుల నైపుణ్యం పెంచడానికి ఉపయోగపడే ఏటిసిని ప్రభుత్వం మంజూరు చేయడం పట్ల ప్రణవ్ బాబు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి విద్యార్థులను తీసుకెళ్లడానికి 3 బస్సులకు టెండర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ 8వ కాలనీ లోని సెక్టార్-3 సింగరేణి హై స్కూల్ కి విద్యార్థులను వివిధ ప్రాంతాల నుండి తీసుకురావడానికి మూడు బస్సులకు టెండర్లను పిలిచింది. ఒక డ్రైవర్ 56 మంది విద్యార్థులు కెపాసిటీ గల బస్సు, ప్రతి నెల 1000 కిలోమీటర్లతో పాటు 12 గంటలు అందుబాటులో ఉండాలని కండిషన్ విధించారు. మూడు సంవత్సరాలకు గాను రూ.1.40 కోట్లతో టెండర్లు పిలిచారు. జూలై-10 వ తేదీ లోపు టెండర్లు వేయాలని యాజమాన్యం కోరింది.

## భూభారతి సదస్సులో కాకర్లపల్లి గ్రామస్తుల ఉమ్మడి దరఖాస్తు

**- రెడ్డి చెరువు ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని వినతి**

**సూర్య, మంథని**



మంథని కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనిల్ రెడ్డి కి కాకర్లపల్లి దళితులు దరఖాస్తు అందజేశారు. మంథని శివారులోని సర్వే నెంబర్ 633,634 లో 16 ఎకరాల రెడ్డి చెరువు ప్రభుత్వ భూములు గత 50 సంవత్సరాల క్రితం నిరుపేద దళితులకు ప్రభుత్వం ఇచ్చిందని ఇట్టి భూములకు పట్టాలు ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా దళితులు న్యాయపోరాటం చేస్తున్నారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం పేదలకు అసైన్డ్ ప్రభుత్వ భూములను పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాకర్లపల్లి గ్రామ దళితుల ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను దళితులకు ఇచ్చి పట్టాలు చేయాలని దరఖాస్తులో పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కాకర్లపల్లి గ్రామ దళితులు గుండారపు శ్రీనివాస్, మంథని రామచందర్, బూడిద మధునయ, గుండారపు భూమయ్య, బోసిల్లి గట్టయ్య, మంథని అశోక్, మంథని రాజశేఖర్, మంథని సమ్మయ్య, శ్రీకాంత్, చంద్రమ్మ, నిర్మల పాల్గొన్నారు.



## జీఎం ను సన్మానించిన ఐఎన్టీయూసీ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు ను ఐఎన్టీయూసీ నాయకులు జక్కుల దామోదర్ రావు శాలువాతో సన్మానించారు. జిఎం నరేంద్ర సుధాకరరావు అమెరికా కి వెళ్లి తిరిగి రావడం జరిగింది. ఈ క్రమంలో ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో నూతన షావెల్ ను ప్రారంభించడానికి రాగా ఆయనను జక్కుల దామోదర్ రావు సన్మానించారు.

## ఆర్జీ-2 లో కొనసాగుతున్న యోగా శిక్షణ శిబిరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 డివిజన్ లో యోగా శిక్షణ శిబిరాలు కొనసాగుతున్నాయి. జిఎం బండి వెంకటయ్య ఆధ్వర్యంలో అన్ని గనులు, డిపార్ట్మెంట్ లలో శిక్షణ శిబిరాలు జరుగుతున్నాయి. ఉదయం విధులకు హాజరు అయిన ఉద్యోగులకు యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ యోగా పై శిక్షణ ఇస్తున్నారు.

